అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :247 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 15 - మార్చి - 2026

## శ్రీవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు



తిరుమలకు పోటెత్తిన భక్తులు

అలిపిరి వద్ద బారులు తీరిన వాహనాలు

అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ

అలిపిరి వద్ద భారీగా బారులు తీరిన వాహనాలు

తిరుపతి : తిరుమలకు సాధారణంగానే భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఇక వరుస సెలవులు వస్తే అది మరింతగా పెరుగుతోంది. వారాంతపు సెలవులు కావటంతో తిరుమల దారులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సొంత వాహనాల్లో తరలి రావటంతో మిగతా..2లో

## లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు



ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా,

దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు.

హైదరాబాద్: గ్యాస్ కొరత, మూసీ ప్రాజెక్టు అంశాలపై ప్రభుత్వ తీరును తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. మిగతా..2లో

## బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు




- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు
# ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

- 'గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను.
- అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,"
- పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో మార్చి 15వ తేదీన ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, "గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు.

## బండి సంజయ్ పాదయాత్రలో...
# డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

- 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు,
- తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. మిగతా..2లో

## కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు




- ఎన్ డీఏతో పొత్తుపై స్పష్టత ఇచ్చిన టీవీకే
- కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్న స్పష్టం
- పొత్తుపై జరుగుతున్న చర్చంతా హోగానాలేనంటూ కొట్టిపారేసిన పార్టీ

ఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో

## మమత సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది
## బంగాల్ లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు

ఎన్నికల వేళ బంగాల్ లో రూ.18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ




ఢిల్లీ : అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్ )ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు. మరోవైపు, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. హిందూ శరణార్థులు తమకు ఓటు వేయరనే కారణంతోనే తృణమూల్ కాంగ్రెస్ ఇలా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై టీఎంసీ దాడులకు దిగడం సిగ్గుచేటని మోదీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న, బంగాల్ కు 'మహా జంగిల్ రాజ్' పాలనను తీసుకొచ్చిన మమతా సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని అన్నారు. నిరంకుశ టీఎంసీ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, 'మార్పు అనే తుపాను'ను ఆపలేదని పేర్కొన్నారు. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ లోని భారీ జనసమూహమే ఇందుకు నిదర్శనమన్నారు. బంగాల్ లో మళ్లీ చట్టబద్ధమైన పాలన వస్తుందని, అప్పుడు దురాగతాలకు పాల్పడిన టీఎంసీ నాయకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

### ఎన్నికల వేళ ఘాటు విమర్శలు

'టీఎంసీ ప్రభుత్వం తాను పనిచేయదు, ఇతరులు పనిచేయడానికి అనుమతించదని, అందుకే బంగాల్ లో అనేక కేంద్ర పథకాలు నిలిచిపోయాయని' మోదీ ఆరోపించారు.

## పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు
# ATM'లా మారిపోయింది

- భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు
- పంజాబ్ అప్పులు, మాదకద్రవ్యాలు, మత మార్పిడులు, అవినీతికి నిలయంగా మారిందంటూ ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లీ: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. భగవంత్ మాన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ పార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఒక మారిపోయిందని షా ఆరోపించారు. అప్పులు, డ్రగ్స్, అక్రమ మత మార్పిడులు, అవినీతి, గ్యాంగ్‌స్టర్ల అరాచకాలతో పంజాబ్ నాశనమైందన్నారు. మాదకద్రవ్యాల సమస్య నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయగలిగే శక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రమే ఉందన్నారు. శనివారం పంజాబ్‌లోని మోగా జిల్లా, కిల్లి చాహ్లేన్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. పంజాబ్ ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీకి, శిరోమణి అకాలీదళ్, ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశాలు ఇచ్చారని మిగతా..2లో

## నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు..
# జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్




- మాజీ సీఎం జగన్‌పై ఎమ్మెల్యే గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలు కూడా మోస్తున్నారని మండిపడ్డారు.

అమరావతి, మార్చి 14: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. గంటల తరబడి జగన్ మీడియా ముందుకు వచ్చి సోది చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్ నిజాలు మాట్లాడితే బాగుండేదని..

## గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం
# ప్రజల సమస్యలు తెలుసుకున్న జనసేనాని

- అల్లూరి జిల్లాలో జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పవన్
- ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్తూ రోడ్డు పనులు పరిశీలన
- తాగునీటి వసతులను గిరిజనుల నుంచి అడిగి తెలుసుకున్న పవన్



అమరావతి : 'ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. మీ కష్టాలు వినేందుకే వచ్చా' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజనులకు స్పష్టం చేశారు. అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్యే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పవన్ నిర్వహించారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారుల పరిశీలనకు పాడేరు మండలం నందిగరువు గిరిజన గ్రామానికి వచ్చిన ఆయన దారి పొడవునా గిరిపుత్రులతో మమేకమయ్యారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి ప్రజల మధ్యలోనే నిర్వహించాలని నిర్ణయించిన అధినేత పవన్‌కల్యాణ్ ఈ క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసుకునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. ముందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు మిగతా..2లో

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన




- గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు.
- పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.
- రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో

మొదటి పేజి తరువాయి

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై
# మంత్రి నారాయణ కీలక ప్రకటన

అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి ఈరోజు నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంఠాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

## నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు..
# జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్

ఆయన పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలూ మోస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం జగన్ హయాంలో చేసిన అప్పుల కుప్పపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. కాగ్ అని సరిగ్గా పలకలేని వాళ్లు గంటల తరబడి ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో కాగ్‌కు తెలియకుండా కార్పొరేషన్లను తాకట్టుపెట్టి చేసిన అప్పులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నవరత్నాలు ఇవ్వలేదు కానీ రూ.9లక్షల కోట్లకు పైగా అప్పుల 'రత్నాలు' ప్రజలకు ఇచ్చారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌లు చేయడానికే నవరత్నాలు అనే పేరుతో ప్రజాధనాన్ని దోచేశారని ఆరోపించారు. ఎవరి జేబులు నింపుకోవడానికి అప్పులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకరికే అమ్మఒడి ఇచ్చి మరొకరికి అన్యాయం చేశారని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయికి లెక్క చెబుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. జగన్‌కు సమాధానం కావాలంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయాంలో ప్రతిదీ కల్తీ అయ్యిందని, భగవంతుడి ప్రసాదాన్నీ భయం, భక్తి లేకుండా కల్తీ చేశారని ఆరోపించారు. హత్యలు, కుట్రలు, దోపిడీలు చేస్తారని.. కానీ ఎవరూ మాట్లాడకూడదని కోర్టుల చుట్టూ తిరుగుతారని వైసీపీపై ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసి, ఆ హత్య గురించి మాట్లాడకూడదని గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్న ఘనత జగన్‌దని వ్యాఖ్యానించారు. జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో తిరుమల లడ్డూను కల్తీ చేసి లక్షలాది భక్తుల ఆరోగ్యం, విశ్వాసాన్ని నాశనం చేశారని ఆగ్రహించారు. ఆ పాపం బయటపడుతుంటే 'ఎవరూ మాట్లాడకూడదు' అని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కి మొట్టికాయలు తిన్నారని వైసీపీపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పిటిషన్ కేవలం క్రిమినల్ కేసులో నిందితులను రక్షించడానికి చేసిన పనికిమాలిన ప్రయత్నమని సుప్రీంకోర్టు కొట్టేసిందని పేర్కొన్నారు. కల్తీ నెయ్యిపై చర్చ జరగకుండా అసెంబ్లీ నుంచి వైసీపీ నేతలు పారిపోయారంటూ ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యలు చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు
# ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## బండి సంజయ్ పాదయాత్రలో...
# డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## శ్రీవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీ ఆలస్యమవుతోంది. ఫలితంగా అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరాయి. టీటీడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహన రద్దీని నియంత్రిస్తున్నారు. వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం: టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్లోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతిని పురస్కరించుకుని అలిపిరి పాదాల మండపం వద్ద నిర్వహించిన వేడుకల్లో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు మెట్లోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ అన్నమాచార్యుల వర్ధంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు సింగపూర్ కు చెందిన భాగ్యమూర్తి ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు పాల్గొన్నారు. కళాకారుల నృత్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో అలిపిరి ప్రాంతం గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. అలిపిరి పాదాల మండపం నుంచి భజన బృందాలు సంప్రదాయ భజనలు చేస్తూ మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్నారు. ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్ తెలిపారు. పూర్వం నుంచి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. సర్వదర్శనానికి 18 గంటల సమయం: తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుంది. సర్వదర్శనం కంపార్టుమెంట్లు నిండి కృష్ణతేజ సర్కిల్ వరకు భక్తులు వేచి ఉన్నారు. శుక్రవారం వేంకటేశ్వర స్వామివారిని 67,264 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారికి 29,410 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.28 కోట్లు వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది.

## లేని గ్యాస్ కొరతను
# సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు



ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ధరలను నియంత్రణలో ఉంచిందని గుర్తుచేశారు. గతంలో రూ. 1,200 వరకు ఉన్న గ్యాస్ ధరను రూ. 900లకు తగ్గించి సామాన్యుడిపై భారం తగ్గించిన ఘనత కేంద్రానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, తాము నది శుద్ధికి వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్టు కోసం 50 మీటర్ల బఫర్ జోన్ అవసరమే లేదని, కేవలం ఒక గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం 100 ఎకరాల భూమిని సేకరించాలని చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. గుజరాత్‌లో సబర్మతి ప్రాజెక్టును ఎవరికీ నష్టం కలగకుండా ఏ విధంగా పూర్తి చేశారో ప్రభుత్వం గమనించాలని సూచించారు.

# మమత సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది- బంగాల్ లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు

మొదటి పేజి తరువాయి

బంగాల్ లో మార్పు ఆసన్నమైందని గ్రహించిన టీఎంసీ కలవరపడుతోందన్నారు. అందుకే ఈ ర్యాలీకి రాకుండా ప్రజలను అడ్డుకునే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అయితే ఎన్ని వ్యూహాలు పన్నినప్పటికీ ప్రజలు ర్యాలీకి హాజరుకాకుండా మమతా సర్కార్ ఆపలేకపోయిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు, టీఎంసీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారికి రక్షణ కల్పిస్తోందని, ఇందుకు సందేశ్ ఖలి, ఆర్ జీ కర్ ఘటనే నిదర్శనమని అన్నారు. టీఎంసీ ప్రజావ్యతిరేక విధానాల వల్ల, చంద్రకోనకు చెందిన బంగాళాదుంప రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించి, టీఎంసీ అన్ని హద్దులూ దాటేసిందని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'టీఎంసీ కేవలం రాష్ట్రపతినే కాదు, దేశంలోని గిరిజనులను, ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించింది' అని విమర్శించారు. బంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోదీ, మమతా సర్కార్ ను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### ఎన్నికల కోసం- అభివృద్ధి పనులు!

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని



నరేంద్ర మోదీ శనివారం బంగాల్ లో రూ.18,680 కోట్ల విలువైన రవాణా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం ఈ బంగాల్ నుంచే లిఖించబడుతోందని పేర్కొన్నారు. అలాగే ఖరగ్ పూర్ -మోరెగ్రామ్ ఎకనామిక్ కారిడార్ కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. 231 కి.మీ పొడవుతో, నాలుగు వరుసల్లో, ఐదు విభాగాలుగా ఈ ఖరగ్ పూర్ -మోరెగ్రామ్ ఆర్థిక కారిడార్ ను నిర్మించనున్నారు. దీని వల్ల సుమారు 120 కి.మీ దూరం తగ్గుతుంది. దాదాపు 7-8 గంటల సమయం ఆదా అవుతుంది. ఈ రహదారి పశ్చిమ మేదినీపూర్ , బంకురా, హుగ్లీ, పూర్బా బర్ధమాన్ , బీర్భూమ్ , ముర్షిదాబాద్ జిల్లాల గుండా వెళ్తుంది. ఈ కారిడార్ ఎన్ హెచ్-16, ఎన్ హెచ్-19, ఎన్ హెచ్ -14, ఎన్ హెచ్ -12 వంటి కీలక జాతీయ రహదారులను కలుపుతూ, మల్టీ-కారిడార్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. వీటితో పాటు ఎన్ హెచ్ -14పై 5.6 కి.మీ పొడవైన దుబ్రాజ్ పూర్ బైపాస్ నిర్మాణానికి, అలాగే కంసాబతి, శిలాబతి నదులపై అదనపు నాలుగు వరుసల ప్రధాన వంతెనల నిర్మాణానికి మోదీ శంకుస్థాపన చేశారు. అంతేకాదు ఎన్ హెచ్ -19, ఎన్ హెచ్ -114 విభాగాలను కూడా ఆయన ప్రారంభించారు. ఇవి రోడ్డు భద్రతను మరింత పెంచి, ప్రయాణ సమయాన్ని, కాలుష్యాన్ని తగ్గిస్తాయని అధికారులు తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు పురూలియా-ఆనంద్ విహార్ టెర్మినల్ ఎక్స్ ప్రెస్ ను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అమృత్ స్టేషన్ పథకం కింద అభివద్ధి చేసిన కామాఖ్యగురి, అనార, తమ్లుక్ , హల్దియా, బాహాభూమ్ , సియురి అనే 6 రైల్వే స్టేషన్ లను ఆవిష్కరించారు బెల్దా-దాంతన్ మధ్య 16 కి.మీ పొడవైన మూడో రైల్వే లైన్ ను, కలైకుండ-కనిమోహులి మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వేలను ఆధునీకరించడానికి ఒక మిషన్ మోడ్ లో తాము పనిచేస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

# పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు »ATM'లా మారిపోయింది

మొదటి పేజి తరువాయి

2027లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. 2026లో ముగ్గురు గ్రామ సర్పంచులు హత్యకు గురయ్యారు. గ్యాంగ్‌స్టర్లు ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా, రాష్ట్రం పూర్తిగా మాదకద్రవ్యాల ముప్పుతో సతమతమౌతోంది. రైతులు కూడా ఎన్నో విధాలుగా నష్టపోతున్నారు. మరోవైపు, ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో మునిగిపోయింది. దిల్లీ నుంచి వచ్చిన నలుగురు సుబదార్లు, రాష్ట్రంలో కూర్చొని సంపదనంతా బయటకు తరలిస్తున్నారు. భగవంత్ మాన్ కేవలం కేజ్రీవాల్ కు పైలట్ గా మాత్రమే వ్యవహరిస్తున్నారు."

**- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**

మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేసే ధైర్యం వారికి లేదు!

మరోవైపు, రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి షా ప్రస్తావించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే ధైర్యం 'ఆప్'నకు లేదని, దాన్ని అరికట్టడంలో కాంగ్రెస్, అకాలీలు ఇప్పటికే విఫలమయ్యాయని విమర్శించారు. అయితే వాటిని రాష్ట్రం నుంచి పూర్తిగా తొలగించగలిగే వారు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం నరేంద్ర మోదీ ప్రభత్వమేనని షా వ్యాఖ్యానించారు. ఎందుకంటే, తమ ప్రభుత్వం హయాంలో జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని, ఉగ్రవాదం కూడా చివరి దశలో ఉందని, నక్సలిజం నేడు అంతిమ దశకు చేరుకుందని షా పేర్కొన్నారు. కాబట్టి, రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే రెండేళ్లలో పంజాబ్‌లో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని షా హామీ ఇచ్చారు.

### హామీలను నెరవేర్చిందా?

మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోతున్నాయని, ఫలితంగా నిరుద్యోగులు పెరుగుతున్నారని షా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను (అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని పెంచడం)



నెరవేర్చిందా అని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, 2027లో పంజాబ్ లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అమిత్ షా మాట్లాడారు. ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే అంతా మార్చి చూపిస్తామన్నారు. గతంలో అకాలీదళ్ సర్కార్ లో బీజేపీ భాగస్వామిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు పంజాబ్ ప్రజల ఆశీస్సులు తీసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు.

# కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ముఖ్యంగా దళపతి విజయ్ నేతృత్వంలోని తమిగళ వెట్రి కజగంపైనే అందిరి దృష్టి నెలకొంది. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్ డీఏతో పొత్తు ఉంటుందని వార్తలు వస్తోన్న ఈ క్రమంలో విజయ్ పార్టీ క్లారిటీ ఇచ్చింది. ఎన్ డీఏ కూటమితో పొత్తుకు ఎటువంటి ఆస్కారం లేదని స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. టీవీకే జిల్లా కార్యదర్శులతో జరిగిన వర్చువల్ సమావేశంలో పార్టీ బలాబలాలు సహా పొత్తులపై చర్చ జరిగిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ర్మల్ కుమార్ తెలిపారు. ఎన్ డీఏతో పొత్తుకు అవకాశమే లేదన్న ఆయన సిద్ధాంతాల పరంగా బీజేపీ తమకు శత్రువని పేర్కొన్నారు. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని పోటీ చేస్తే విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయని జిల్లా కార్యాదర్శులు, టీవీకే ప్రధాన కార్యదర్శికి తెలియజేసినట్లు తెలిసింది. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ, పార్టీ సభ్యులు అధికారిక ప్రకటనలనే నమ్మాలని కోరారు.

### 'తమిళనాడు ప్రజల సమస్యలపై దృష్టి'

అటు టీవీకేతో పొత్తు గురించి తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ ను ప్రశ్నించగా, ఆయన సూటిగా సమాధానం ఇవ్వలేదు. మీరు కూటమి గురించి ఆలోచిస్తున్నారని, తను మాత్రం తమిళనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే దృష్టి ఉందని చెప్పారు. ముఖ్యంగా చట్టవ్యవస్థ వైఫల్యం, మహిళల భద్రతపై ఆందోళన చెందుతున్నాని అన్నారు. టీవీకే స్థాపన సమయంలో విజయ్ తమ ప్రధాన రాజకీయ ప్రత్యర్థి డీఎంకే అని, సిద్ధాంతపరమైన ప్రత్యర్థి బీజేపీ అని స్పష్టం చేశారు. అయితే ఎన్ డీఏ కూటమిలో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్యవర్తిత్వం చేసినట్లు వచ్చిన వార్తలు వచ్చాయి. దీంతో టీవీకేఎన్ డీఏ కూటమి అవకాశంపై చర్చలు మళ్లీ తెరపైకి వచ్చాయి. టీవీకేను ఎన్ డీఏలో చేర్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో పార్టీ క్లారిటీ ఇవ్వడంతో పొత్తుపై స్పష్టత వచ్చింది.

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

ఇక ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్ డీఏ సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్ కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది

### ఎన్నికల తేదీల కోసం ఎదురుచూపులు

కాగా, తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుంది. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్ కలిసి పోటీ చేయనున్నాయి. బీజేపీ-అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. నటుడు విజయ్ కూడా బరిలోకి దిగడంతో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 133 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 18 సీట్లు, పీఎంకే 5 సీట్లు, వీసీకే 4, ఇతరులు 8 స్థానాల్లో గెలుచుకున్నాయి. డీఎంకే నేతృత్వంలోని కూటమి మొత్తం 159 సీట్లు సాధించింది. ఎన్ డీఏ 75 సీట్లు గెలుచుకుంది, అందులో అన్నాడీఎంకే 66 స్థానాల్లో విజయం సాధించింది.

## గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం
# ప్రజల సమస్యలు తెలుసుకున్న జనసేనాని

కాలినడకన పయనమైన పవన్‌కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఆ తర్వాత మార్గ మధ్యలో రోడ్డు పనులను పరిశీలించారు. నందిగరువు జంక్షన్, రోడ్డు, తాగునీటి గురించి స్థానికులు మాట్లాడారు, పిల్లలకు బ్యాగులు అందజేశారు. గిరిజనుల తాగునీటి వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అల్లూరి జిల్లా నందిగరువులో పార్టీ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారుల థింసా నృత్యాన్ని పవన్‌కల్యాణ్ ఆస్వాదించారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. "గత ప్రభుత్వం కనీసం



సమస్యలు కూడా విన్న పరిస్థితులు లేవు. మీరెవరూ నన్ను కలిసి రోడ్లు వేయాలని కోరలేదు. మీ కష్టాలు చూసే రహదారుల నిర్మాణానికి ఉపక్రమించా. సరైన రహదారి లేకుండా ఇబ్బంది పడుతుంటే చూసి తట్టుకోలేకపోయా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. ప్రజల కష్టాలు విని పరిష్కరించేందుకు మీ ముందుకొచ్చా". -పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం ఈ సందర్భంగా శుభాభినందనలను తెలిపారు మంత్రి లోకేశ్ విషెస్: జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజా జీవితాల్లో భాగం కావడం చాలా సంతోషమని మంత్రి అన్నారు. ఈ శుభ సందర్భంలో జనసేనాని పవనన్నకు, నేతలు, కార్యకర్తలకు లోకేశ్ హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్, మార్చి14: గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్(ప్రా+) సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం



6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

# జనసేన పార్టీ పతాక ఆవిష్కరణ



**విజేత కృష్ణ :** కృష్ణ మండల గుడేబల్లూర్ గ్రామం లో జనసేనపార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా జనసేన పార్టీ కట్ట నిర్మాణం మరియు పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం పూజారి కృష్ణమూర్తి మరియు గుడిపేపు ఆంజనేయులు ఆధ్వర్యం లో చేయడం జరిగింది అని ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జనసేనపార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు జనసేన పార్టీ లో కొత్తగా డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కండువా కప్పి 20 మంది యువకులను స్వచందంగా పార్టీ లో కి ఆహ్వానించారు గ్రామలో జనసైనికులు కష్టపడి ఈ కార్యక్రమం నిర్వహించారు అని వారికి మరియు ఇక్కడ కష్టపడిన జనసైనికుడికి కృతజ్ఞతలు తెలిపారు మన అధినేత పవన్ కళ్యాణ్ గారు మన లాంటి సామాన్య యువకుడికి రాజకీయాల్లో రావాలని అవినీతి లేని రాజకీయం రావాలని ఒక మంచి సంకల్పంతో జనసేన పార్టీ ని 2014 లో తెలంగాణ నడిగడ్డ పైన హైదరాబాద్ లో పార్టీ ని స్థాపించడం జరిగింది అని పది సంవత్సరాలు పోరాటం చేసి ఈ రోజు ఎన్డీయే కూటమి లో ఆంధ్రప్రదేశ్ లో భాగస్వామ్యం లో అధికారం లోకి వచ్చింది అని రానున్న ఎన్నికలలో జనసేనపార్టీ తెలంగాణ లో కూడా బలోపేతం అయి అధికారం లో కి రావడం ఖాయం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజక వర్గ నాయకులు యువకులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలి

10వ తరగతి లో మండల టాపర్ సాధిస్తే 11 వేల బహుమానం

గ్రామ టాపరుకు 5 వేలు

సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సిద్ధులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఒత్తిడికి గురికాకుండా ఉండాలని అన్నారు. ఉదయం పరీక్ష రాయడానికి వెళ్లే ముందు విద్యార్థులు అల్పాహారం తిని వెళ్లాలని అన్నారు. సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలో సిద్దులూరు గ్రామానికి చెందిన విద్యార్థులు మండల టాపర్ గా నిలిస్తే 11 వేల బహుమానం అందజేస్తామని తెలిపారు. గ్రామ టాపరుగా నిలిస్తే 5000 రూపాయలు బహుమానం చెల్లిస్తామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ పెన్నులు, పెన్సిల్స్,స్కేల్స్, రేజర్స్, అందజేశామని తెలిపారు.

# దామరకుంట గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**విజేత గజ్వేల్ :** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గ్రామదేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలని నల్ల పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం అందరూ సహకరించాలని కోరుకుంటూ దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీను గోపాల శర్మ,గ్రామ ఉపసర్పంచ్ దేవి రమేష్ పంచాయతీ పాలక వర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవతరగతి తొలి పరీక్ష



**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా మొదటిరోజు శనివారం తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని,ఆదర్శ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాల్లో మొత్తం 440 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు హాజరుకాలేదని 438 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల విద్యాధికారి నర్సింలు తెలిపారు.

# వంట గ్యాస్ కోసం తప్పని తిప్పలు



వంటగ్యాస్ కోసం క్యూ లో గంటల తరబడి వేచివుంటున్న వినియోగదారులు.

ఎల్పిజి గ్యాస్, చమురు కోసం ఎవరు ఆందోళన చెందొద్దు.

ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్రంలో చమురు, ఎల్పిజి గ్యాస్ కొరత ఏర్పడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద వంట గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుకింగ్ కోసం గంటల తరబడి బారులుతీరి క్యూ లైన్ లో వేచివుంటున్నారు. కాగా భారత్ గ్యాస్ తమ మొబైల్ ఫోన్ లో బుకింగ్ కాకపోవడం వలన వినియోగదారులు నేరుగా ఏజెన్సీ కార్యాలయం వద్దకు ఒక్కసారిగా పెద్ద ఎత్తున రావడంతో అక్కడ వినియోగదారుల నుండి ఆందోళన పరిస్థితులు ఏర్పడి, అయోమయం పరిస్థితి నెలకొంది. దింతో అక్కడ ఉన్న సిబ్బందికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కాగా వెంటనే భారత్ ఏజెన్సీ సిబ్బంది ఆర్డివో అనంతరెడ్డి తో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆర్డీఓ వెంటనే అక్కడకు చేరుకొని వినియోగదారులను అదుపులోకి తీసుకవవచ్చి, వారిని క్యూ లైన్ లో వచ్చేవిధంగా కూపన్ లు ఇచ్చి అక్కడ పరిస్థితిని చక్కదిద్దరు. ఇబ్రహీంపట్నం చుట్టు ప్రాంతాలలో పెట్రోల్ బాంక్ లలో డీజిల్ కొరత కూడా ఏర్పడింది. దింతో కొంతమంది అవకాశవాదులు డీజిల్ ఉన్న పెట్రోల్ బాంక్ ల వద్ద డ్రములలో డీజిల్ తీసుకుంటున్నారు.

**ఈ సందర్భంగా ఆర్డీవో అనంతరెడ్డి మాట్లాడుతూ...**

ఎల్పిజి గ్యాస్, చమురు కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. దీనిపై ఎవరు ఆందోళన చెందొద్దు అని భారత్ గ్యాస్ బుకింగ్ టెక్నికల్ ఇష్యూ వల్ల మొబైల్ లో అవ్వడం లేదు. దింతో వినియోగదారులు ఏజెన్సీ కార్యాలయం వద్దకు ఒక్కసారిగా చేరుకొని ఆందోళనకు గురైతున్నారు. కాబట్టి ఎవరు ఆందోళన చెందోద్దని తెలిపారు. అలాగే చమురు కొరతపై వస్తున్న ప్రచారంలో కూడా వాస్తవం లేదు. డీజిల్ కొరత ఏర్పడిందని, పుకార్లు సృష్టించి, అవకాశవాదులు సొమ్మును క్యాష్ చేసుకోవాలని వాద్ధాంతులను సృష్టిస్తున్నారు. కాబట్టి వాద్ధాంతులను ఎవరు నమ్మొద్దు. పెట్రోల్ బంక్ లలో డీజిల్ ను వాహనదారులకు తప్ప, మిగతా ఇతర డమ్ములలో డీజిల్ ను విక్రయించొద్దని పెట్రోల్ బంక్ యాజమాన్యలకు మా నుంచి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించాలి

మర్చి 17న ఇంద్ర పార్క్ వద్ద మత్స్యకారుల ధర్నా కరపత్రం విడుదల.

టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా డిమాండ్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే 2026-27 సంవత్సరం బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా చనిపోయిన 986 మంది మత్స్యకారుల కుటుంబాలకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో నిధులను ఈ బడ్జెట్ లోనే కేటాయించాలని మార్చి 17న ఇంద్ర పార్క్ వద్ద మత్స్యకారుల ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలో మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా పిలుపునిచ్చారు. తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నంలోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగింది. ముందుగా 17న జరిగే ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా మాట్లాడుతూ... దశాబ్ద కాలంగా చేపల వేటకు వెళ్ళిన మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం కోసం నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 6 విడుదల చేసిందని నేటికీ అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ జీవోలే అమలు కాకుంటే సామాన్యులకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ నిర్లక్ష్యం మూలంగా ప్రతి ఏటా ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ అరికట్టడంలో అధికారులు విఫలం చెందుతున్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లాలో అర్హత గల మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలను 2025-26 సంవత్సరమునకు చేపల అమ్మకం చేసుకోవడానికి 40 శాతం రాయితీతో (జనరల్) 60 శాతం రాయితీతో (మహిళలు ఎస్సీ, ఎస్టి కేటగిరి) 19 యూనిట్స్ ను మంజూరు చేసినది. కేంద్ర బడ్జెట్ లో మోడీ సర్కార్ మత్స్యకారులను విస్మరించిదని దేశ బడ్జెట్ లో మత్స్యకారులకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్ లో 5 వేల కోట్ల కేటాయించాలి. ఉచిత చేప పిల్లలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిదని, ప్రతి సోసైటీకి 10 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలనీ అన్నారు లేదంటే భవిష్యత్ లో మత్స్యకారులను ఐక్యశీ చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్, జిల్లా కార్యనిర్వాహాక అధ్యక్షులు చెనమోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బొద్రమోని నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శి తడబోయన కృష్ణ మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమోని రాజేష్ ఖన్నా, ఎలామోని యాదగిరి, పోలేమోని నగేష్, శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు కృష్ణమోని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్థుల భవనాలు?

సర్వే నంబర్ 993లో 'సర్కారు' భూమి కబ్జా

మౌనం వీడని రెవెన్యూ యంత్రాంగం

కోట్ల విలువైన భూమిలో యథేచ్ఛగా అపార్ట్‌మెంట్ నిర్మాణాలు

కలెక్టరేట్ మెట్లెక్కిన రాజకీయ నాయకులు

అయినా కదలని యంత్రాంగం

హైడ్రా పరిశీలించాలి



**సంగారెడ్డి అమీన్పూర్ విజేత :** ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. సామాన్యుడు గజం స్థలం ఆక్రమిస్తే జరిమానాలు విధించే అధికారులు, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి కళ్లముందే కబ్జాకు గురవుతున్నా 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నంబర్ 993లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలుస్తున్న అపార్ట్‌మెంట్ల నిర్మాణం ఇప్పుడు స్థానికంగా పెను దుమారం రేపుతోంది.

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం**

ఈ భూ ఆక్రమణపై స్థానిక రాజకీయ నాయకులు గత కొంతకాలంగా పోరాటం చేస్తూనే ఉన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ మరియు బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు ఆదెల్లి రవీందర్, నందారం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోకల శ్రీనివాస్, సత్యనారాయణ స్థానికులు పలుమార్లు జిల్లా కలెక్టరును కలిసి ఫిర్యాదు చేశారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎంఆర్వో కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు తిరిగినా ఫలితం లేకపోవడంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**విలేజ్ మ్యాప్ చెబుతోంది ఒకటయితే.. జరుగుతోంది మరొకటి!**

"మేము ఇక్కడే పుట్టి పెరిగాము. మా తాతల కాలం నుండి ఏది ప్రభుత్వ భూమి, ఏది ప్రైవేటు భూమి అనే హద్దులు మాకు స్పష్టంగా తెలుసు. విలేజ్ మ్యాప్ పరిశీలిస్తే సర్వే నంబర్ 993 స్పష్టంగా ప్రభుత్వ భూమి అని కనిపిస్తోంది. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని స్థానిక నాయకులు మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల 'అవినీతి' హస్తం ఉందా?**

ఎంతమంది ఫిర్యాదులు చేసినా, నిరసనలు తెలిపినా నిర్మాణ పనులు మాత్రం నిరాటంకంగా, మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. దీని వెనుక అధికారులు కబ్జాదారుల మధ్య లోపయాకారి ఒప్పందాలు ఉన్నాయనే గుసగుసలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే కళ్లు మూసుకుంటే, ఇక సామాన్యులకు దిక్కెవరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పారదర్శకత నిరూపించుకోవాలి**

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే విచారణ జరిపి నిర్మాణాలను నిలిపివేయాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తమ పారదర్శకతను నిరూపించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరిస్తున్నారు.

# జీలుగుమిల్లి లో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్థానిక గడ్డమనగు కాంప్లెక్స్‌లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి అక్కడికి హాజరైన జనసైనికులకు మరియు నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ప్రజాసేవే లక్ష్యంగా, స్వచ్ఛమైన రాజకీయాల కోసం ఈ పార్టీని స్థాపించారని అన్నారు. సాధారణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లు, కష్టాలను ఎదుర్కొంటూ కూడా జనసేన పార్టీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, జనసేన కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండాలని సూచించారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, చిర్రి శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, కోలా మధు, కుంజ రమేష్, అమృతపల్లి రవి, రాయి శివాజీ, పేరా బత్తుల డేవిడ్ రాజ్, ఉలవల శివ, బండారు అనిల్, సిరిబత్తుల స్వామి, చామన శేఖర్, నారగాని నరేంద్ర, పాలోజి దుర్గ ప్రసాద్, శేషు, గంధం పద్మారావు, సంకుల రామకృష్ణ, నడిమి నారాయణ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**విజేత, తరిగొప్పుల :** కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మంద చంద్రయ్య కుమారుడు రమేష్ యాదవ్ వివాహం శనివారం జరగగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్ , కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వరాజు, జనరల్ సెక్రెటరీ పింగిలి ఇంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనుకయ్య, ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రవెల్లి పోచయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు శెట్టి సదయ్య, గొలుసుల రామరాజు , మాజీ ఎంపీటీసీ ముడికే కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి, దామెర లూకా, సొంటెక్క కుమార్, కొండం రవీందర్ రెడ్డి , గొలుసుల రాజు ,యువజన నాయకులు మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలం యూనిట్ గా యూరియా బుకింగ్



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలో ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా యూరియా అమ్మకాలు 01 ఫిబ్రవరి 2026 నుండి అమలు అవుతున్నది. ఐతే జిల్లా ప్రాతిపదికగా మ్యాప్ చేయడంతో జిల్లా లోని ఇతర మండలాల రైతులు యూరియాను జిల్లాలో అందుబాటులో ఉన్న ఏ డీలర్ వద్ద అయినా బుకింగ్ చేసుకునేవారు. దాని వలన మండలంలో యూరియా అందుబాటు లో ఉన్న, వేరే మండలాల రైతులు బుక్ చేసుకున్నందున వారికి నిరాకరించే పరిస్థితి లేదు. ఇతర మండల రైతులకు అమ్మానియము, మా యూరియా మాకె కావాలి అంటూ రైతులు, సొసైటీలు సైతం విజ్ఞప్తి చెసారు. యూరియాకి ఎలాంటి కొరత లేనందున, ఇండెంట్ పెట్టిన వెంబడే యూరియా కేటాయింపులు జరుగుతున్నందున, తేదీ 12 మార్చి 2026 నుండి మండలం యూనిట్ గా మ్యాప్ చేసినారు. రంగారెడ్డి జిల్లాలో 50,552 మంది రైతులు 2 లక్షల 9 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకోగా, ఇబ్రహీంపట్నంలో సైతం ఈ 40 రోజులలో 2874 మంది రైతులు 9123 బస్తాలు యాప్ ద్వారా కొనుగోలు చేశారు. తేది 12 మార్చి 2026 నాడు పిఏసిఎస్ ఉప్పరిగూడకు వచ్చిన 450 బస్తాలు యూరియా, కొనుగోలు చేసిన రైతుల వివరాలు తనిఖీ చేయగా, సొసైటీకి సంబంధించిన రైతులు 95 శాతం, ఇబ్రాహీంపట్నం మండలంలో ఇతర గ్రామాలకు చెందిన రైతులు 5 శాతం బుక్ చేసుకున్నట్టు తేలింది. మరో 3 రోజులలో 40 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ ద్వారా అందుబాటులోకి రానుంది కావున రైతులు ఎవరు ఆందోళన చెంద వద్దు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తున్నట్టు తెలిసిన, పంటసాగు చేయని వారు భూమి ఉన్న రైతుల పరిట బుక్ చేసుకొని నిల్వ చేసి నట్టు గుర్తించినా ఇస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన శిక్ష కు అర్హులవుతారు. రైతులు కూడా వారి ఫోన్ నంబర్ కు యూరియా బుకింగ్ కై వచ్చె ఓటిపి ని ఇతరులకు షేర్ చేయరాదని, డీలర్ వద్ద ఉన్న వాలంటీర్ల సహాయంతో లేదా తెలిసిన వారి సహాయంతో ఇంటి వద్ద నుండే యూరియా బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి విద్యాధరి తెలిపారు.

# కల్లుగీత వృత్తి సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించాలి

### ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లు గీత సొసైటీలను తక్షణమే పునరుద్ధరించాలి

### ఈ నెల 17న చలో ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయండి

### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



**విజేత ములుగు ప్రతినిధి :** కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జిల్లాలోని కల్లు గీత కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కల్లు గీత కార్మికుల కు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున (14) న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ముఖ్యుల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీ పేరుతో రద్దయిన సొసైటీలపై గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లు గీత సోసైటీ లను పునరుద్దరణ చేయాలని మాట్లాడడం జరిగిందన్నారు. అధికారం వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా ఇప్పటివరకు రద్దైన సొసైటీలపై ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఏజెన్సీలో కల్లు గీత వృత్తిదారులకు గుర్తింపు కార్డు లేకపోవడంతో కల్లు గీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు నోచుకోలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే ఏజెన్సీ సొసైటీలను పునరుద్దరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ సైట్ ఓపెన్ చేసి పెన్షన్ సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 11 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత సంక్షేమానికి 5000 కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని సొసైటీ లకు భూమి కొనుగోలు పథకం కింద భూమికొని ఇవ్వాలని వారన్నారు. ఏరులై పారుతున్న మద్యాన్ని నియంత్రించాలని అన్నారు. ప్రతి గీత కార్మికుని కి టూ వీలర్ బైక్ ఇవ్వాలని జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 17న కల్లు గీత రణ బేరి పేరుతో జరుగు ఇందిరా పార్క్ ధర్నాను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికో గౌడ్ ఊరుకో వాహనంతో పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ (సురేష్ )గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్. వత్సవాయి సారయ్య గౌడ్. రుద్రబోయిన మల్లేష్ గౌడ్. తిర్రి సంపత్ గౌడ్ పైడి మల్ల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ

### విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత





**విజేత దేవరపల్లి ;** నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలోని స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ, దూబచర్లలో పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమం పార్డ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 10 పేద కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె తదితర నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించేందుకు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని--విద్యార్థులను ఉద్దేశించి అతిథులు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ మహాలక్ష్మి సమేత చిన్న వెంకన్న స్వామి పీఠాధిపతి శ్రీమాన్ డాక్టర్ గురు గోవింద చిన్న వెంకన్న స్వామి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి, పదవ తరగతి పరీక్షలకు ఉపయోగపడే పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ నల్లజర్ల శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ షరీఫ్ విద్యార్థిని--విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ఫోల్డర్స్ అందజేశారు. ముఖ్య అతిథులుగా పాస్టర్ జాన్ విక్టర్ బాబు, పాస్టర్ గుడిసె వంశీకృష్ణ పాల్గొని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి కృష్ణ ప్రసాద్, జీవి ప్రసాద్, యోగ మిత్ర రాజారావు, సోమిశెట్టి వెంకటరావు, అకాడమిక్ ప్రిన్సిపల్ కెల్లా వంశీకృష్ణ అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ అంబటి సంఘమిత్ర మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నార ఈకార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్

## అక్రమంగా తరలిస్తున్న కోడి వ్యర్థాల వ్యాన్ సీజ్ చేసిన ఎస్ ఐ. వి క్రాంతికుమార్



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం ఆంధ్ర బోర్డర్ పోలీస్ చెక్ పోస్ట్ దగ్గర సమాచారం మేరకు తెలంగాణ నుంచి వస్తున్న ఏపీ 39 డబ్ల్యు బి 6069గల ఐచర్ వ్యాన్ ని చెక్ చేయగా దుర్వాసనతో ప్లాస్టిక్ సంచులలో కోడి వ్యర్థాలను తరలిస్తున్న ఐచర్ వ్యానిని ఎస్ ఐ.క్రాంతికుమార్ సిబ్బంది తో కలసి సిజ్ చేసి డ్రైవర్ ని అదుపులోకి తీసుకోవడం జరిగింది .

## కాసిపేట 1 ఇంక్లైన్ గని సందర్శించిన అసిఫాబాద్ డి ఎఫ్ ఓ

### ఘనంగా సన్మానించి మేనేజర్,ఎఐటియుసి, ఐఎన్టీయూసీ యూనియన్లు.



**విజేత బెల్లంపల్లి :** శనివారం ఉదయం కుటుంబ సమేతంగా అసిఫాబాద్ డి ఎఫ్ ఓ. నీరజ్ తిబ్రేవాల్, ఇఫ్ఫ్సు సందర్శించారు. నీరజ్ తిబ్రేవాల్ మేనేజర్ సతీష్ గారు,ఎఐటియుసి పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మినారాయణ, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్ శాలువా,బొకేతో సన్మానించి,మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించినా అనంతరం వారిని గని పని స్థలాలకు తీసుకువెళ్లడం జరిగింది.పని చేస్తున్న కార్మికులను ఉద్దేశించి కష్టరతమైన పనులను చాకచక్యంగా నిర్వగిస్తున్న ఉద్యోగులు చాలా గొప్పవారని అన్నారు.ఉద్యోగులు, అధికారుల ఆతిధ్యం మారుపురానిదని అన్నారు.గనిలో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్న విధానం,మిషనరీ పనితీరు,గని ఆవరణలో మొక్కల పెంపకం,మామిడితోటలు,పార్కు లను చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్,టీబిజిక్స్ నాయకులు అఫ్జలుద్దీన్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ బ్యాక్‌వాటర్స్‌లో యువకుడు మృతి





**విజేత,పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం జుకాల్ గ్రామానికి చెందిన బెస్తా లక్ష్మయ్య (25) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని యెల్లమ్మరాళ్లపాయ సమీపంలో ఉన్న నిజాంసాగర్ బ్యాక్‌వాటర్స్‌కు శుక్రవారం మధ్యాహ్నం తన సోదరులు సంగమేశ్, దత్తులతో కలిసి చేపల వేటకు వెళ్లిన లక్ష్మయ్య తెప్పపై ఉండగా అనుకోకుండా జారి నీటిలో పడిపోయాడు.సాయంత్రం వరకు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గాలింపు చేపట్టినా ఫలితం లేకపోయింది. శనివారం ఉదయం మళ్లీ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టగా ఉదయం సుమారు 8 గంటల సమయంలో లక్ష్మయ్య మృతదేహం లభించింది.చేపల వలలో చిక్కుకోవడంతో ఈదలేక మునిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఈ ఘటనపై శంకరంపేట్ (ఏ) ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెద్ద శంకరంపేట్ లో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్ష -- 6 మంది గైర్హాజరు





**విజేత,పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ లో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం 427 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 421 మంది పరీక్షకు హాజరయ్యారు. 6 మంది విద్యార్థులుగైర్హాజరయ్యారు.బాలుర ఉన్నత పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులు ఉండగా, 202 మంది పరీక్షకు హాజరయ్యారు. 5 మంది గైర్హాజరయ్యారు.జడ్‌పి హెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 219 మంది హాజరై పరీక్ష రాశారు. ఒక విద్యార్థిని గైర్హాజరైంది.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పేట ఎస్‌ఐ ప్రవీణ్ రెడ్డి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ శేఖర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాస్



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు మాణిక్యం కవిత దంపతుల కుమారుడు ప్రణీత్, స్వాతి దంపతులను గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు శనివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎండి షమా పాష, గుజ్జ గంగాధర్ రావు, బత్తిని శివశంకర్ గౌడ్, వైనాల వెంకన్న,పసునూటిశంకర్,ఓరుగంటి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నాయకుడికి అండగా నిలిచిన కూటమి నాయకులు



**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన నాయకుడు గుండె జేసు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో కూటమి నాయకులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. జేసు కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న నాయకులు వారి ఇంటిని సందర్శించి పరామర్శించారు. కుటుంబ అవసరాల కోసం నిత్యవసర సరుకులను అందజేసి తమ మద్దతు తెలిపారు. అలాగే జేసుకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ జేసు కుటుంబానికి ఎప్పటికప్పుడు సహాయం అందిస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమవంతు సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ,పోనగంటి శ్రీనివాస్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు అనిల్ కుమార్.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూడేల్లి లక్ష్మీనారాయణ అలాగే పేరుబోయిన నాగరాజు. సిరిబత్తుల స్వామి, ఏసొబ్ నాయుడు, పేరం జగన్, అన్నారపు మల్లు, పగిడిపల్లి చిట్టి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని ఆధ్వర్యంలో ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం



**విజేత పోలవరం :** పోలవరం మండలం నూతనగూడెం నందు జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవన్ని జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నూతనగూడెం లో గల స్తూపంవద్ద జనసేన పార్టీ జెండాను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిన్ని, వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి. రాంప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, మార్కెట్ యాడ్ డైరెక్టర్ మామిడిపల్లి. స్వాతి, పాత పట్టిసీమ జనసేనా గ్రామ పార్టీ అధ్యక్షులు కరీబండి. గనిరాజు, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల. సాయి కృష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్లు మిరియాల. చంటి, ఎదిరేసి. వెంకట్రావు, టౌన్ ప్రెసిడెంట్ అనిశెట్టి. రాధాయ్యా, జనసేన వీర మహిళ సిగిలి. సీత, మామిడిపల్లి. ప్రసాద్, బండి. బాబి, కుడిదాల. శ్రీను, కాప. రాంబాబు, సిద్దన. చిన్న రాంబాబు, జల్లేపల్లి. దుర్గాప్రసాద్, సిద్ధన. రామకృష్ణ, మిరియాల. ఆంజనేయులు, వంశి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అమీన్‌పూర్: విజేత :** జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ 270 డివిజన్‌లో ఉన్న నల్లూరి హైట్స్ అపార్ట్మెంట్ కాలనీ వాసుల సమస్యకు అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి స్పందించి సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నల్లూరి హైట్స్ కాలనీలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో స్థానిక ప్రజలు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల కాలనీ అంతా చెత్తగా మారి, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని కాలనీ వాసులు ఇటీవల శశిధర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న వెంటనే స్పందించిన శశిధర్ రెడ్డి, రోడ్డు సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తన ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు నల్లూరి హైట్స్ అపార్ట్మెంట్ సమీపంలో సుమారు 124 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డు నిర్మాణ పనులను సొంత నిధులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని ఆయన చెప్పారు. రోడ్డు పనులు ప్రారంభమైనందుకు కాలనీ వాసులు శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు.గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా, మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తుల పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు పైప్‌లైన్‌ల మరమ్మతులు మరియు నిర్వహణ పనులను తక్షణమే పూర్తి చేసి నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు మోటార్ల సమస్యలు వంటి చిన్న చిన్న లోపాలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని చెప్పారు ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి.శనివారం రోజున ఇందుర్తి చిగురుమామిడి పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు సమయానికి చేరుకున్నారు. మండలంలోని అత్యధికంగా విద్యార్థులు ఇందుర్తి సెంటర్లో మోడల్ స్కూల్ విద్యార్థుల తో పాటు ఇందుర్తి,నవాబుపేట ముదిమాణిక్యము రామంచ గ్రామాల స్కూల్ విద్యార్థులు 161మంది పరీక్షలకు హాజరయ్యారు చిగురుమామిడి సెంటర్ లో సుందరగిరి,రేకొండ బొమ్మనపెల్లి చిగురుమామిడి చిన్న ముల్కనూర్ గ్రామాల స్కూల్ విద్యార్థులు 134 మంది విద్యార్థులు హాజరయ్యారు మండలంలో మొత్తం కలిపి రెండు సెంటర్ల గాను 295 మంది విద్యార్థులకు 295 మంది విద్యార్థులు పరీక్షలకు మొదటి రోజు హాజరైనట్లు మండల విద్యాధికారిని జయప్రభ తెలిపారు ఇందుర్తి సెంటర్ వద్ద విద్యార్థులకు పెన్నులను మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్థానిక సర్పంచ్ చింతపూల నరేందర్ తో కలిసి అందజేశారు విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు,144 సెక్షన్ పర్యవేక్షకులు ఇన్విజిలేటర్లు తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అధికారులు కఠినంగా తనిఖీలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద తల్లిదండ్రులు తమ పిల్లలకు ధైర్యం చెప్పి లోపలికి పంపించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు.

## సురక్షితమైన రహదారుల నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పంచాయతీ రాజ్ శాఖతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిపై అధికారులతో విస్తృతంగా చర్చించారు చెడు స్థితిలో ఉన్న రహదారులను గుర్తించి వాటి మరమ్మతులకు మరియు కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు ప్రజలు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేలా రహదారి వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే తెలిపారు అదేవిధంగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ ఆఫీస్ విజయనగరం బ్రాంచ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం



మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేసిన మహేంద్ర హాస్పిటల్స్ సిబ్బంది





**మెంటాడ(విజయనగరం ) విజేత:** విజయనగరం కంటోన్మెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ ఆఫీస్ బ్రాంచ్ లో విజయనగరం మహేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర హాస్పిటల్ లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ బి. మహేంద్రగిరి హాజరై సుమారు 150 మంది బ్యాంకు ఉద్యోగులకు ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, 2డి, ఎకో పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. హాస్పటల్ డాక్టర్ మహేంద్రగిరి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, ఖాతాదారులు కు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించామన్నారు. మహేంద్ర హాస్పిటల్ లో పండగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటలు అన్ని రకాల వైద్య సేవలు అందుతాయి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనారోగ్యాలు చెప్పి రావడంలేదని, వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు విరివిగా వస్తున్నాయని అని అన్నారు. రీజనల్ మేనేజర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పి తమ స్టాఫ్ ఆరోగ్యం కోసం ఈ విధంగా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అని అన్నారు. ఇదివరకే మా బ్రాంచ్ లో బ్లడ్ డొనేషన్ క్యాంపు కూడా పెట్టామని ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజంలో చాలా ఉపయోగం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మహేంద్ర హాస్పిటల్ డాక్టర్ బి. ప్రశాంతి( గైకాలజిస్ట్‌అబ్సత్త?ట్రీషియన్ ), డాక్టర్ కె. జయశంకర్ కృష్ణ ( జనరల్ మెడిసిన్) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియన్ మేనేజర్ సురేష్ బాబు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీన ఢిల్లీలో యువజన కాంగ్రెస్ తలపెట్టిన పార్లమెంటు ముట్టడికి తరలిరండి



యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపు.

ముఖ్య అతిథిగా హాజరై ఛలో డిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.





**విజేత ఖమ్మం ప్రతినిధి :** అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఢిల్లీలో తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ యువజన కాంగ్రెస్ శ్రేణులకుపిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని రైతుల పొట్ట కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందం చేసుకొని అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసి భారతదేశంలో ఉన్న రైతులను రోడ్డున పడేవేసిందని ఈఒప్పందాన్నిరద్దుచేసుకోవాల్సిందిగా భారతదేశంలోని ప్రతిపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు నిలదీసిన మోడీ ప్రభుత్వంలో చలనం లేదని, ఈ విషయంపై నిత్యం పోరాటాలు చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కార్యకర్తలపై మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కేసులు బనయించడమే పనిగా పెట్టుకొని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందని అయినప్పటికీ దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఈరోజు భారతదేశంలో ఉన్న రైతుల పక్షాన పోరాడుతూ అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ భారత్ మరియు అమెరికా యొక్క చీకటి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని పార్లమెంటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని ఢిల్లీ బయలుదేరుతున్నట్టు తెలియజేశారు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో అంజనీ కుమార్, బాలగంగాధర్, ఆదర్శ్, హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయి తేజ, ఖైసర్, యశ్వంత్, యడ్లపల్లి తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన అప్పయ్యపల్లి గ్రామ సర్పంచ్



**విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా ప్రణాళిక గ్రామ అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ గ్రామంలోని నర్సరీని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించి శ్రమదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 99 రోజుల గ్రామ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గొప్ప ప్రణాళిక తో ప్రజలకు చేరువై ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారికి అందని అభివృద్ధి పలాలు అందే విధంగా కృషి చేయడానికి గ్రామ ప్రథమ పౌరుడిగా గ్రామ ప్రజల రుణాన్ని తీర్చుకోడానికి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి ,ఉపాధి హామీ కూలీలు కారోబార్ పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపల్ ఆర్థిక సంవత్సరం మొదటి బడ్జెట్ సమావేశం



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షతన శనివారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై మున్సిపల్ బడ్జెట్ పై చర్చించారు. చేవెళ్ల మున్సిపల్ కార్యాలయానికి ఏడాదికి పన్నుల రూపంలో రూ.10 కోట్ల 2 లక్షల 90 అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మున్సిపల్ అభివృద్ధి కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మున్సిపల్ అభివృద్ధి అధిక నిధులు వస్తాయని చెప్పారు. మున్సిపల్ కు వచ్చే ఆదాయాన్ని అవసరం ఉన్న ఖర్చు చేయాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో నీటి సమస్య, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు

## జంగేడు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం జంగేడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.జంగేడు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షాకేంద్రంలోఉన్నసౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లును అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఒత్తిడికిలోనుకాకుండాప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజేందర్, పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ గాతంతో బిల్ ఆపరేటర్ మృతి

### చేబర్తి గ్రామంలో విషాద ఛాయలు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన నీరుడి జహంగీర్ బాబు విద్యుత్ శాఖలో బిల్ కలెక్షన్ గా పనిచేస్తున్నారు.శనివారం నాడు గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో బాబు కరెంట్ స్తంభం పైన షాక్ రావడంతో పోల్ నుండి క్రింద పడ్డాడు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా జహంగీర్ బాబు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.బాబు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.బాబు కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలను ఆలయ ఏఈఓ కు అందచేసిన శ్రీ రామదాసు సేవ సమితి





**విజేత, గణపురం :** గణపూర్ మండలం ధర్మారావుపేట నుండి శుక్రవారం భద్రాచలం గోటి తలంబ్రాలను తీసుకెళ్లిన శ్రీ రామదాసు సేవ సమితి ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్ కు అందించడం జరిగిందని.భూపాలపల్లి జిల్లా తో పాటు హన్మకొండ,ములుగు జిల్లా సేవ సమితి సభ్యులు సుమారు 150 మంది ఈ తలంబ్రాల అప్పగింత కార్యక్రమంలో పాల్గొన్నారని ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. తనీషా మందిరం నుండి భద్రాచలం పుర విధులలో రామ నామ స్మరణ తో శోభయాత్రగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణ సీతమ్మకు, చీర ,సారే, పూలు, పండ్లు రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బాద్యులు బెనికి రాజేందర్,ఆకుల దామోదర్,కురిమిళ్ల తిరుపతి, దూలం శంకర్,పనికేల వసంత,జీడీ స్వర్ణలత,కేశెట్టి స్వామి, ములుగు జిల్లా బాద్యులు సకినాల వజ్ర రఘు, ఆవుల సుశీల, హన్మకొండ జిల్లా బాద్యులు నాయిని సుమలత నాగరాజు, నిలబోయిన రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్

### యూనియన్ నూతన అధ్యక్షుడు ఎర్రి వెంకటరెడ్డి ఎన్నిక



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా ఎర్రి. వెంకటరెడ్డి.ఉపాధ్యక్షులుగా సురగౌని రాజు.దేవులపల్లి మల్లేశం.కోశాధికారిగా రేపాక వెంకటస్వామి కార్యదర్శిగా కే. సురేష్ రెడ్డి.కార్యవర్గ సభ్యులుగా టీ. ప్రశాంత్. డి. ప్రసాద్ రెడ్డి. బి.సురేష్ బి. నరసింహారెడ్డి.బి. బాలకిషన్ మరియు ఇతర సభ్యులను సలహాదారులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్రి. వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ కి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తీరుస్తానని అదేవిధంగా సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా సభ్యుల సమక్షంలో ఆదుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మరియు కొన్ని కంపెనీలు సకాలంలో వేతనాలు చెల్లించని ఎడల ఆ కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి సకాలంలో వేతనాలు వచ్చే విధంగా చేస్తానని అన్నారు. అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పొదిల విజయలక్ష్మి కి నివాళులు





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో పొదిల విజయలక్ష్మి అంతిమ యాత్రకు హాజరయ్యి నివాళులు అర్పించిన జిల్లా, మండల మరియు గ్రామ నాయకులు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి నిన్న మధ్యాహ్నం దివంగతులైనారు. వారి అంతిమ యాత్ర విశేష ప్రజానీకం నడుమ జరిగింది. వారి భౌతికకాయానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఏం ఎల్ సి బాలసాని లక్ష్మీ నారాయణ, వడ్డేబోయిన నరసింహారావు,సాధు రమేష్ రెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి, శెట్టి రంగారావు, కొత్త సీతారాములు, కనిశెట్టి నర్సయ్య, కనకం జనార్ధన్,పగడాల మంజుల, పునుకోలు రామబ్రహ్మం, పసుపులేటి దేవేందర్, సామినేని వెంకటయ్య,చందు జనార్ధన్, రాజేసీ కృష్ణ ,చెరుకూరి శేషగిరిరావు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, వై విక్రమ్, యర్రా శ్రీనివాస రావు, రాయల వెంకటేశ్వర్లు,గుంటుపల్లి శ్రీదేవి, జబ్బార్, సి పి ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, వెంపటి సురేందర్,దండి శ్యామ్, జాబిశెట్టి శ్రీనివాస్ అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు.. వారిలో బచ్చు మధు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, భూక్యా శ్రీనివాస్, భట్టు పురుషోత్తం, మెరుగు రమణ, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, బైరెడ్డి వెంకట్రామ రెడ్డి,రాపర్తి శరత్, పి రామారావు, యర్రా అప్పారావు,మదూరి పూర్ణ చందర్, సముద్రాల శ్రీనివాస్, బైరిశెట్టి శ్రీనివాస్, అల్లం శ్రీనివాస రెడ్డి, మదూరి ప్రసాద్, ,సీ హెచ్ విప్లవ కుమార్, మాటేటి రవి, నరాల నరేష్,దాసరి మధు, హారిక నాయుడు, చల్ల ప్రతిభ రెడ్డి, పసుపులేట్ దుర్గా, పసుపులేటి వెంకట్,ముదసాని ప్రతాప్ రెడ్డి,వడ్డేబోయిన శంకర్, రామిశెట్టి విజేత, వడ్డేబోయిన శ్రీనివాస్, సంపటి నరసింహారావు, నాళం సతీష్, కోనేటి నారాయణ, తిరుమలశెట్టి జయప్రకాశ్, కాసిన్నీ శ్రీనివాస్, బొమ్మిసెట్టి రమేష్, గోకుల్, రమేష్, వెన్న పండు,రామకృష్ణ, నాయుడు , పాలకుర్తి నాగేశ్వరరావు , పగడాల కిషోర్ మరియు దొడ్డా రామారావు తదితరులు హాజరయ్యి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ప్రజా ప్రభుత్వం తోఫా
# కిట్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల ముస్లిం కుటుంబాలకి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్ల పంపకం ఈ రోజు వరంగల్ క్రాస్ రోడ్ లోని మసీద్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ పోకబత్తిన అనిత , వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ పాల్గొని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ముస్లిం కుటుంబలకి ప్రభుత్వం తరుపున తోఫా కిట్లు అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అలానే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనారిటీ లకు రిజర్వేషన్ కల్పించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఏ పథకం అమలు చేయాలి అన్న అది కేవలం



కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుంది అని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వక్క హామీ నేరవేరుస్తారు మన శ్రీనన్న అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్ లు వెంపటి ఉమా, బానోత్ దివ్య,బుర్ర మహేష్, కడవ నవీన్, బానోత్ ప్రసాద్, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ,పాలేరు



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కల్లెం శేషి రెడ్డి వెంపటి సురేష్, వెంపటి రవి,ఎండ్ హుస్సేన్,బానోత్ కిషోర్, హరి, రంజిత్ నాయక్ ముస్లిం సోదర సోదరిమణులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# కందకుర్తి పుష్కర ఘాట్ ను సందర్శించిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే ఏడాది 2027లో జూన్ 26వ తేదీ నుంచి జులై 07వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పనుల గురించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి, మంజీర, హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగమంగా ప్రసిద్ధి గాంచిన కందకుర్తి



ప్రాంతానికి పుష్కర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. గత పుష్కరాలను బట్టి చూస్తే ఈసారి కూడా ప్రతి రోజు సగటున రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పక్కాగా పనులు జరిపించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు, దుస్తులు మార్చుకునే గదులు వంటివి అందుబాటులో ఉండాలన్నారు. వీఐపీ, వీవీఐపీల కోసం కొత్తగా మరో ఘాట్ నిర్మించాలని సూచించారు. అన్ని ఘాట్ల వద్ద భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా రేయిలింగ్, రక్షణ కంచె ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, పుష్కర ఘాట్ వద్ద అవసరమైన వాటికి పెయింటింగ్ చేయించి ఆకట్టుకునే రీతిలో పరిసరాలను ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భక్తుల నుండి ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రధాన మార్గం నుండి పుష్కర ఘాట్ల వరకు రోడ్డు వెడల్పు, మరమ్మతులు జరిపించాలని అన్నారు. అవసరమైన చోట కల్వర్టులు, వంతెనల నిర్మాణాలు కూడా జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చేపట్టాల్సిన ప్రతి పనిని గుర్తిస్తూ సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం

## వికారాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తి కావడం
## వికారాబాద్ ప్రాంత ప్రజలకు ఎంతో గర్వకారణం

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ హైకోర్టు పరిధిలో నిర్వహించిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అడ్వకేట్ ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం సాధించారు. మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేసిన ఈ ఎన్నికల్లో ఆయన మూడో స్థానంలో నిలిచి గెలుపొందడం విశేషం.న్యాయవాదుల మధ్య మంచి పేరు సంపాదించిన మహేష్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని పొందారు. కోర్టు పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల కోసం ముందుకు రావడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. సీరియల్ నెంబర్ 77తో పోటీ చేసిన మహేష్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు ఉచితంగా పుస్తకాలు అందించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆసుపత్రుల్లో సహాయం చేయడం వంటి సేవల ద్వారా



ఆయన మంచి గుర్తింపు పొందారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన న్యాయవాదులు మంచి మెజార్టీతో ఆయనను గెలిపించారు. ఈ పదవీ కాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. ఈ సందర్భంగా తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులందరికీ



ఆకుల మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# దివంగత పొదిల విజయలక్ష్మీకి ఘన నివాళులు అర్పించిన వద్దిరాజు రవిచంద్ర



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మీ శుక్రవారందివంగతులయ్యారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల



గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, కాపు జేఏసీ చైర్మన్ చందు జనార్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితర ప్రముఖులు శనివారం ఉదయం వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ విజయలక్ష్మీ అంతిమయాత్రలో పార్థివదేహాన్ని ఉంచిన పాడేను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దివంగత విజయలక్ష్మీ భర్త దేవేందర్, కుమారుడు రవికుమార్,కుమార్తె శైలజ, వారి కుటుంబ సభ్యులను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు,జనార్ధన్, రామారావు, పోలీస్ అధికారులు రామోజీ రమేష్,సాధుల సారంగపాణి, ఎక్సైజ్ శాఖ అధికారి శ్యామ్, బీఆర్ఎస్ నాయకుడు బచ్చు విజయ్ కుమార్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ




సానుభూతి తెలిపారు.

# ఖమ్మం నగరంలోద
# పెంచిన ఆస్తి పన్ను వెంటనే తగ్గించాలి

## వై విక్రం,సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి



**విజేత ఖమ్మం ప్రతినిధి :** జి ఓ ను పక్కనబెట్టి 2013 సంవత్సరం కు ముందు కట్టిన ఇళ్లు మరియు బిల్డింగ్స్ పై కూడా ఆస్తి పన్ను పెంచి వసూలు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలి.ఇప్పుడు కొత్తగా ఇంటి స్థలం చూట్టూ మరియు బిల్డింగ్స్ పార్కింగ్ స్థలం, అలాగే అండర్ గ్రౌండ్ స్థలాన్ని కూడా స్లాబ్ లెక్క కట్టి భారీగా ఆస్తి పన్నులు వేస్తున్న వైనం.దినికి తోడు ఆస్తి పన్ను పై వడ్డీ పేరుతో మరింతగా ఆర్థిక అపరాధ రుసుం వసూలు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలి. లేనియెడల కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతాం.

# గ్రామాల అభివృద్ధి శాంతిభద్రతల
# పరిరక్షణలో ప్రజా ప్రతినిధుల పాత్ర చాలా కీలకం

## గ్రామలలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు
## గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్




**విజేత గజ్వేల్ :** గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ శనివారం స్థానిక గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులతో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజా ప్రతినిధుల పాత్ర చాలా కీలకమని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రవేశ మార్గాలు నిష్క్రమణ మార్గాల వద్ద విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల అపరిచిత వ్యక్తుల కదలికలను గమనించవచ్చని నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అతి వేగంతో వాహనాలు నడపడం వంటి పనులు చేయకుండా చూడాలని కోరారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని హెచ్చరించారు.గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నిలిపివేయాలని నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పేకాట లేదా ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు గ్రామాలు వేదిక కాకూడదని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(గుట్ట) కు
# నూతన చైర్మన్‌గా డా. కూరపాటి ప్రదీప్ కుమార్

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా ఎండోమెంట్ అధికారి సమత, ఈవో జగన్మోహన్ రావు సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దేవస్థానం చైర్మన్‌గా డా. ప్రదీప్ కుమార్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడి, మంగళ వాయిద్యాల నినాదాలతో భక్తిమయంగా మారాయి. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా కర్నాటి రాధిక, చిన్ని మధుసూదన్ రావు, చల్లా మధుసూదన్ రావు, మోర్ల శ్రీనివాస్, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల రవికుమార్, పంతం సీతారాములు, శనగవరపు ప్రసాద్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కూరపాటి ప్రదీప్ కుమార్ బాధ్యతల స్వీకార మహోత్సవం సందర్భంగా గుట్టపై పండుగ వాతావరణం నెలకొంది.




# దుండిగల్ తండా లో చెత్త మోపు...
# పట్టించుకోని అధికారులు

## ఖాళీ స్థలం చెత్త డంపింగ్ యార్డ్‌గా మారిందా? ప్రజల ఆగ్రహం



**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ దుండిగల్ తండా సెర్వే నెంబర్ 684 ప్రాంతంలో చెత్త సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. స్థానికంగా ఖాళీ స్థలంలో కంపెనీ నుండి వ్యర్థలు తీసుకోచ్చి భారీగా చెత్తను పడేస్తుండడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త గుట్టలు పెరుగుతుండడంతో దుర్వాసన వ్యాపించి, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు వాహనాలు వచ్చి చెత్తను ఈ ప్రాంతంలో పడేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఏర్పడుతోందని వారు చెబుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి ఈ చెత్తను తొలగించి, ఇకపై ఎవరూ ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఖాళీ స్థలాలను చెత్త మోపుగా మార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించి పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఎస్సి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎస్ఎఫ్ఐ నాయకుడు ముదిగొండ ప్రశాంత్




**విజేత, ములకలపల్లి :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ ఎస్ఎఫ్ఐ ములకలపల్లి మండల కమిటీ ఘనంగా శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు ముదిగొండ ప్రశాంత్ ప్రారంభించారు. నైపుణ్యంతో రాణించాలి: విద్యార్థులు పరీక్షల్లో తమ ప్రతిభను చాటి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి మండల కీర్తిని పెంచాలని కోరారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని, ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, రామ్ చరణ్, చంటి, గాయత్రి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ప్రాణ స్నేహితులు చిలుక ప్రదీప్, తాటికొండ సన్నీ చాకుంట అడ్డ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించి రెండు కుటుంబాల వారికి తలా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరు లో ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం



**విజేత కుకునూరు :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలం లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుక్కునూరు గణేష్ నగర్ కాలనీలో జన సైనికుల ప్రభంజనం ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగేందర్, ములి శెట్టి జయంత్ నాయుడు ఉపాధ్యక్షులు వెంకన్న బాబు టౌన్ ప్రెసిడెంట్ సీతా నాయుడు అలాగే టిడిపి నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొని ఈ యొక్క దినోత్సవాన్ని ఎన్నడూ చేయని విధంగా కుకునూరు మండలంలో ట్రేడ్ మార్క్ క్రియేట్ చేశారు

# వేసవి కాలం నీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా అధికారులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పైప్‌లైన్‌ల మరమ్మతులు మరియు నిర్వహణ పనులను తక్షణమే పూర్తి చేసి నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. మోటార్ల సమస్యలు వంటి చిన్న చిన్న లోపాలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని చెప్పారు. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ లో కందులు కొనుగోలు కేంద్రం, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## నియోజకవర్గ కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి

**విజేత చొప్పదండి :** గ్రామపంచాయతీ సర్పంచ్ లు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, తాగు నీటి సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని డిసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు,ఉన్నతాధికారుల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని దిశా నిర్దేశం చేశారు.సమస్యలు తీర్చి, ప్రజలకు సౌకర్యాలు కల్పించి, అభివృద్ధి చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.గ్రామాల వారిగా ఉపాధిహామీలో మంజూరి కాబడిన సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు పూర్తి చేయాలని సూచించారు.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రూ. 8000 లకు అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 60 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణి



చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ రాజేందర్,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, కార్యదర్శి రాజేశ్వరి. సిఈఓ తిరుపతి రెడ్డి,ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, కొట్టే సునీత అశోక్, గుర్రం సుజిత్, పిట్టల వెంకటేష్, సురేష్, సర్పంచ్ లు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, దానగుణం, సహనం రంజాన్ మాసం మనకు నేర్పే మంచి విషయాలు



ఏలూరు శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులు,టి జి ఓ 'స్

**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు , టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ , శ్రీనివాస్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రెవెన్యూ, హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు, సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్)




వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియుఐక్యతనుపెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం, అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి



రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి.విజయకుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కష్టాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, కొనిదెన శ్రీనివాసరావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, షేక్ అస్లాం, సయ్యద్ జిలాని, ఏమే హలీం , ఎండి ముజాహిద్ , ఏం ఏ గౌస్ , తాజుద్దీన్, జహీరుద్దీన్ , జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, , పరిశపుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్సూర్ వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

# ఎల్ పిజి సిలిండర్లు దాచి బ్లాక్ మార్కెటింగ్ గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వినియోగం అక్రమాలపై కఠిన నిఘా ఉంచాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్లు దాచివేత, బ్లాక్ మార్కెటింగ్, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వినియోగించడం వంటి అక్రమాలపై కఠిన నిఘా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా అందుబాటును నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు మరియు జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా గ్యాస్ సరఫరా కొనసాగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహవినియోగవినియోగదారులతో పాటు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లు ప్రాధాన్యతతో సరఫరా చేయబడుతున్నట్లు తెలిపారు. గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ గ్యాస్ గోదాములు,నిల్వ కేంద్రాలను సమీక్షిస్తూ సరిపడా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వినియోగ దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. గ్యాస్ గోదాములు, పంపిణీ కేంద్రాలను నిరంతరం తనిఖీ చేసేందుకు డీటీ, ఆర్ఐ, ఎస్ఐలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాలను గుర్తించి చట్టపరమైన చర్యలు కోవాలని తీసుకోవాలనితెలిపారు.శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో 6 కేసులు నమోదు చేసి, 13



గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 సెక్షన్ 6ఏ మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై ప్రజలకు సరైన సమాచారం జిల్లా యంత్రాంగం ద్వారా పంపే సమాచారం మాత్రమే ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికను రాష్ట్ర స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్కమిటీకి పంపుతున్నామని తెలిపారు.జిల్లాలో ఎల్‌పీజీ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు జిల్లాఅధికారులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ఏజెన్సీలు సమన్వయం తపనిచేయాలని కలెక్టర్సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లోఎస్పి పోలీస్,రెవెన్యూ,పౌర సరఫరాలు, రవాణా, వైద్య, విద్యా,వ్యవసాయ,సంక్షేమ శాఖల అధికారులు, గ్యాస్



ఏజెన్సీమేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంకటాల నుండి విముక్తి కలిగించేదే హనుమాన్ చాలీసా పారాయణం

## శ్రీధరానంద భారతీ స్వామి, వేద పునీతానంద భారతీ స్వామి ఉద్బోధ

**విజేత,బాల్కొండ :** భీంగల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో హనుమాన్ చాలీసా శతవారాల విజయోత్సవ ఆధ్యాత్మిక మహాసభను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైదిక ధ్యాన యోగ ఆశ్రమం వ్యవస్థాపకులు, నిత్యాగ్నిహోత్రులు,వైదిక పండితులు ఆచార్య శ్రీధరానంద భారతీ స్వామి,వైదిక పురోహితులు,అనువాదకులు, ఆధ్యాత్మిక ప్రవచన వక్త,వేద పునీతానంద భారతీ స్వామి ప్రధాన వక్తలుగా విచ్చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కారులు జ్యోతి ప్రకాశనం చేసి భక్తులను, ధార్మికులను ఉద్దేశించి అమృత ప్రవచనం చేశారు.సత్సంగాన్ని నిర్వహించారు. భజన కీర్తనలను ఆలపించారు. హనుమాన్ చాలీసాను సామూహికంగా పారాయణం చేశారు. తదనంతరం స్వాములు ప్రసంగిస్తూ తమ ప్రసంగంలో హనుమాన్ చాలీసా



పారాయణం చేయడం వల్ల భయం, ఆందోళనలు తొలగిపోయి మానసిక ప్రశాంతత, అపారమైన ఆత్మవిశ్వాసంతో పాటు దైవిక రక్షణ లభించి, శని దోషాలను దుష్టశక్తుల ప్రభావాన్ని తొలగిస్తుంది అని అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యంతో పాటు సంకటాల నుండి విముక్తి లభిస్తుందని వివరించారు. అందుకే నిత్యం హనుమాన్ చాలీసా చదవడం వలన జీవితంలో విజయం, సకల శుభాలు కలుగుతాయి



అని అన్నారు. కార్యక్రమానికి ప్రముఖ వ్యాఖ్యాత కంకణాల రాజేశ్వర్ వ్యాఖ్యానం చేశారు.ఈ కార్యక్రమంలో నడుకుడ గంగ సాయన్న, మందం భూమేశ్వర్, శారదాశ్రం పీరి గంగాధర్, రాగి రమేశ్, కనక దాసు, చింతలూరి గంగాధర్, గజ్జెల నీలకంఠం, కొట్టూరు విజయ్, కొట్టూరు కిషన్, ధర్మజాగరణ గంగాధర్, కౌన్సిలర్ పర్స అనంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జే.జే నర్సయ్య, ఈశ్వర్ సాయి, వుప్పుల నవీన్, అమరవాజి మంజుల, లక్ష్మీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుల సేవలో స్వర్ణిక స్వచ్ఛంద సేవా సంస్థ

## వీల్ చైర్స్ ను స్పాన్సర్ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్.

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణానికి చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ వారు దివ్యాంగుల కోసం మూడు వీల్ చైర్స్ ను సత్తుపల్లి పట్టణంలోని స్వర్ణిక దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థకి వితరణగా ఇచ్చిన వీల్ చైర్స్ ను దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్ మాట్లాడుతూ స్వర్ణిక స్వచ్ఛంద సేవా సంస్థ రవి దివ్యాంగులకు ఆయన చేసే సేవలను ప్రశంసించారు. స్వర్ణిక దివ్యాంగుల సేవా సంస్థ ఫౌండర్ రవి మాట్లాడుతూ.. ఎంతోమంది దాతల సహాయంతో నిర్భాగ్య స్థితిలో ఉన్న దివ్యాంగులకు ఎంతో కొంత మా వంతు సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా దివ్యాంగుల కోసం వీల్ చైర్స్ ను స్పాన్సర్ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ వేడుకలు





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** నియోజకవర్గంలో జనసేన13వ ఆవిర్భావ వేడుకలను శనివా రం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ ఐలాండ్ వద్ద జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి ఆధ్వర్యంలో నిర్మించిన జనసేన స్థూపాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 13 సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేనప్పటికీ రైతులకు, పేదవారికి,జన సైనికులకు అండగా నిలుస్తూ సొంత ధనాన్ని ఖర్చు చేసి పార్టీని నడిపారన్నారు.పవన్ నాయకత్వంలో నడిచే జన సైనికులంతా రూపాయి ఆశించకుండా సొంత సొమ్ము ను ఖర్చు చేసి పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నార ని,వారి కృషి వలనే పార్టీ పటిష్టంగా ఉందన్నారు. ఎక్కడ తగ్గాలో తగ్గి,ఎక్కడ ఎదగాలో ఎదిగి చూపించి అనేకమంది జన సైనికులకు భవిష్యత్తును ఇచ్చిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నా రు.నాలుగువేల కిలోమీటర్ల మేరా రహదారులు నిర్మించిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందనీ చెప్పారు. జనసైనికుల కుటుంబాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అధినేత పవన్ ఉద్యమి సభ్యత్వం నమోదు ద్వారా రూ 5 లక్షలు ప్రమాద భీమా అను రూపొందించారన్నారు. గిరిజన ప్రాంతాలు ఏర్పడి ఎన్నో ఏళ్ళు గడుస్తున్నప్పటికీ గిరి పుత్రులను పట్టించుకున్న నాథుడే లేదని పవన్ అధికారంలోకి వచ్చిన తరువాత అటవీ శాఖపై పట్టుత్వం పెంచి గిరిజనులను ఆదుకునేందుకు గిరిజన ప్రాంతాల్లో ఉద్యానవన పంటలను ప్రోత్సహించి వారి ఆదాయం పెరుగుదలకు కృషి చేస్తున్నారని తెలిపారు. అడవి తల్లి బిడ్డ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన,రోడ్ల అనుసంధానం మెరుగు పరచి వారి అభ్యున్నతికి పవన్ ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి,పుల్లా బాబీ,అడపా ప్రసాద్,సజ్జా సుబ్రహ్మణ్యం, పాలూరి వెంకటేశ్వర రావు,చాపల రమేష్,మద్దాల మణికుమార్, దినేష్ యాదవ్, గుండుమోగుల సురేష్, రామిశెట్టి సురేష్, మైలువరపు రాజేంద్రప్రసాద్, పైబోయిన వెంకటరామయ్య అడబాల నారాయణమూర్తి, కోనగళ్ల హరినాథ్,కట్టుబోయిన వెంకటలక్ష్మి, వెజ్ విజయ రత్నకుమారి, ముద్దాల లక్ష్మీ ప్రసన్న జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# అన్నదాతలకు భరోసా





### జిల్లాలో 1.03 లక్షల మంది రైతులకు రూ. 58.79 కోట్ల జమ

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** జిల్లాలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం కింద మూడవ విడత నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటరామన్న గూడెం ఉద్యానవన విశ్వవిద్యాలయం లోని కృషి విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1,03,761 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ. 41.50 కోట్లు, కేంద్ర ప్రభుత్వం తరపున రూ. 17.29 కోట్లు కలిపి మొత్తం రూ. 58.79 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. ప్రతి రైతు ఖాతాలో రూ. 6,000 జమ అయ్యాయని, సాగు ఖర్చులు తగ్గించేందుకు జిల్లాలో ఇప్పటికే 45 డ్రోన్లను సబ్సిడీపై అందించామని వివరించారు. భూ యజమానులతో పాటు కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని, నగదు జమ కాని వారు వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. అనంతరం ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాయని కొనియాడారు. నియోజకవర్గం లో 18,361 మంది రైతులకు రూ. 10.40 కోట్లు లబ్ధి చేకూరిందని, ధాన్యం కొనుగోలు చేసిన 24 నుండి 48 గంటల్లోనే నగదు చెల్లింపులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని మామిడి, ఉల్లి, కోకో రైతులను ఆదుకోవడంతో పాటు రవాణా ఛార్జీల బకాయిలను కూడా త్వరలోనే ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి పను లు వేగంగా సాగుతున్నాయని ఆయన అభినందించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కె. ధనుంజయ రావు, ఆర్డీవో ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా. చ. రూత్, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున్, ట్రైలర్స్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాసపు స్వామి, ఏఎంసీ చైర్మన్ మంగ రమేష్, రిజిస్ట్రార్ డా. కె. మాధవి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట భీమ శంకర్, వ్యవసాయ శాఖ డీడీ లలిత సుధ, ఏడీ ఆర్. గంగాధర్ రావు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీవీకే మల్లికార్జున రావు, కొవ్వూరు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. వెంకటస్వామి, జడ్పీటీసీలు ముత్యాల ఆంజనేయులు, యు. వరలక్ష్మి, ఎంపీపీలు పి. శేషులత, కె. వెంకటలక్ష్మి, సర్పంచ్ పి. నాగ అంజుష, ఎంపీటీసీ సిహెచ్. సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ పాతూరి రామప్రసాద్ చౌదరి, తహసిల్దారులు సునీల్ కుమార్, రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు బషీరాబాద్ లో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం

491 మంది విద్యార్థులు హాజరు

నలుగురు విద్యార్థి గైర్హాజరు

ఎంఈఓ దూసరాములు



**విజేత తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు 2025 - 2026 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 10 వ తరగతి రాసే విద్యార్థుల కోసం బషీరాబాద్ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొత్తం 495 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 491 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్ల. ఎంఈఓ దూసరాములు ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలలో ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బషీరాబాద్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**విజేత,ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి :** దుర్గాపురం పసుపులేటి వారి వీధి, అల్లూరి సీతారామరాజు వంతెన సెంటర్లలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు, ముఖ్య అతిథిలుగా శ్యాంప్రసాద్, రుద్రశేఖర్ నాయుడు, జిడగం శ్రీనివాస్ పాల్గొన్న జనసేన అధ్యక్షులు దాసరి నాగరాజు, పాలుగోన్నారు ఈ సందర్బంగా రాజనాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేసి వారి అడుగు జాడల్లో నడుద్దామని తెలిపారు. జనసైనికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారని తెలియజేశారు అలాగే ఆకలి లేని సమాజం కోసం పేదలకు, బాటసారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము అని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలువురికి మొక్కలను, ఆరోగ్యకరమైన పండ్లను పంపిణీ చేసామని అన్నారు."సమాజ మార్పు కోసం, ప్రజల గొంతుకగా పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ నేడు 13వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వకారణం అని రాజకీయాల్లో జవాబుదారీతనం, సామాజిక బాధ్యతను పెంచడమే జనసేన లక్ష్యం అని, ఈ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు అని. ఇది ప్రజలకు సేవ చేసే ప్రతిజ్ఞ అని ఆయన తెలిపారు. ఈ రక్తదానం చేసిన ప్రతి జనసైనికుడికి, వీర మహిళలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పిచ్చేశ్వరరావు, రామిశెట్టి సుధాకర్, మారాసు రమణ, సర్దార్ శ్రీను, పసుపులేటి రంజిత్ మచ్చ కృష్ణారావు, సి హెచ్. దుర్గారావు. తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

మాజీ కౌన్సిలర్ సంగీత ఠాగూర్

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి విజ్ఞప్తి



**విజేత తాండూరు :** మాజీ కౌన్సిలర్ మరియు బీ ఆర్ఎస్ మహిళా అధ్యక్షు రాలు సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ... గత మూడు రోజులుగా తాండూర్ లో మంచినీటి సరఫరా లేకుండా సామాన్య ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు .ఈ విషయమై అధికారులను అడగగా పరిగిలో పైప్ లైన్ రిపేరింగ్ జరుగుతుందని ఇంకా మూడు నుండి నాలుగు రోజుల వరకు నీటి సరఫరా ఉండదు అని చెప్పడం జరిగింది. మరి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. మన తాండూర్ కి కాగ్నా నది దేవుడు ఇచ్చిన వరమని ఆ నది నీళ్ల ను సరఫరా చేయాలని గత రెండేళ్ల నుంచి ఇలాగే ప్రతిసారి పైప్ లైన్ రిపేరింగ్లని పండుగల సమయంలో నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు .ఇప్పుడు ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మరియు హిందువుల నూతన సంవత్సర ఉగాది పండుగల సమయంలో నీటి సరఫరాను ఆపేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. కావున ఇలాంటిది పునరావృతం కాకుండా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తక్షణమే స్పందించి కాగ్న నది నీళ్లను సరఫరా చేయాలని మన తాండూరు కాగ్న నది నీళ్లను మనమే వినియోగించుకునేటట్టు అంతరాయం లేని నీటి సరఫరాను జరపాలని దానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కిష్టయ్య వెంకటమ్మ కూతురు వివాహానికి పుస్తెమెట్టలు అందజేసిన మన్సాన్పల్లి 8వార్డు సభ్యురాలు ఏర్పుల సరిత గణేష్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మనసాన్ పల్లి గ్రామంలో 8 వాడు మెంబర్ ఏర్పుల సరిత గణేష్, ఎద్దు కిష్టయ్య వెంకటమ్మ వాళ్ల కూతురు పెళ్లికి ఆర్థిక సాయంగా కిష్టయ్య వెంకటమ్మ, కూతురి పెళ్లి కీ పుస్తె మెట్టెలు ఆర్థిక సాయం చేసిన ఏర్పుల సరిత గణేష్, ఈ కార్యక్రమంలో ఏర్పుల మైసయ్య సంగం ఇస్తారి సంఘం యాదయ్య కిష్టమ్మ జగదాంబ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు,

# చిన్నారులకు పోషకాహారం అందించాలి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి లోపాలు లేకుండా చిన్నారులకు పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందించే భోజన వసతులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికలతో కలిసి స్వయంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది రోజూ ఇలానే ఉంటుందా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగారు. అనం తరం విద్యార్థులు భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేయగా తమకు సైకిల్ స్టాండ్ లేక తమ సైకిల్స్ ఎండ వానలకు పాడైపోతున్నాయని తమకు రోడ్డు వేయించాలని కోరారు. వెంటనే సైకిల్ షెడ్ ఏర్పాటు చేయడంతోపాటు రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కడప ప్రసాద్, పుల్లా బాబి, అడ్డగర్ల సూరి, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, ప్రదానోపాధ్యాయులు ఎస్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బీసీ సంక్షేమ సంఘం యూత్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుల నియామకం





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ ఆధ్వర్యంలో ఐదు మండలాలకు మండల అధ్యక్షులను నియమించినట్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తెలిపారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఈ నియామకాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతికి యువత ముందుకు వచ్చి సంఘం కార్యకలాపాలను బలోపేతం చేయాలని సూచించారు. సంఘం కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ నియామకాలలో పెనుబల్లి మండలం బీసీ యూత్ అధ్యక్షుడిగా రాయల శ్రావణ్ కుమార్, వేంసూరు మండలం బీసీ యూత్ అధ్యక్షుడిగా మిట్టపల్లి త్రినాధ్ కుమార్, కల్లూరు మండలం బీసీ యూత్ అధ్యక్షుడిగా కొండపల్లి మురళీకృష్ణ, సత్తుపల్లి మండలం బీసీ యూత్ అధ్యక్షుడిగా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోమటి తిరుమలరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా శ్రీను ని నియమించారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా బీసీ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీసీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టినరోజు కార్యక్రమం



**విజేత, బాల్కొండ :** బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్కొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.వారిలో బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్,సాగర్, కట్టెల శీను,ఇఫ్తాకార్, కన్నెపోశెట్టి,వేంపల్లి పెద్ద రాజేశ్వర్,జెట్టి జనార్ధన్,శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే



**విజేత దేవరపల్లి :** దేవరపల్లి బీహెచ్ ఎస్సార్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ అధ్యక్షతన జరిగింది కళాశాల చైర్పర్సన్ కరస్పాండెంట్ డి మేరీ కమల డి సువర్ణ రాజు ఆహ్వానితులుగా హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకొని దానిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఏవో డి .ఆనంద్ ప్రసాద్. అతిధులు గోవర్ధన్. ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్. ఘనంగా సత్కరించారు అనంతరం విద్యార్థులు చే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు. అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయం గుమ్మం ప్రతిష్ట

ప్రెసిడెంట్ వనమా రాంబాబు ఆధ్వర్యంలో



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియకులాగూడెం గన్నవపుగుంట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కోదండ రామాలయ గుమ్మని అంగరంగ వైభవం గా ప్రతిష్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వనమా రాంబాబు,గ్రామ అర్చకులు,మామిళ్ళ వెంకటరమయ్య,మామిళ్ళ సీతారామయ్య, పి. రమేష్,జి.జగదీష్, వనమా యేసు గ్రామస్తులు పాల్గొన్నారు

# పలుకుల తల్లికి.. పదాల పల్లకి



సంగీత సాహిత్యాలు సరస్వతీ స్తనద్వయమని అలంకారికుల మాట. కానీ సి.నారాయణరెడ్డికి అవి రెండు కళ్లు. రెండిటిపైనా ఆయనకు అపారమైన ప్రేమ, ఆసక్తి. ఆయన కవిత్వం,సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. 'కర్పూర వసంతరాయలు', 'నాగార్జున సాగరం'

కావ్యాల సాహితీమూలాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వాటి స్థానం తెలిసిందే.అద్భుతమైన గాన యోగ్యత కలిగిన కవ్వాలీలను

ముట్టుకుంటే 'సంగీత సాహిత్య' సమాహార శైలి అనుభూతిలోకి వస్తుంది.సినిమాల్లోనూ ఈ కోవలో అనేక గీతాలు రాశారు సినారె. వాటిలో

'స్వాతి కిరణం' (1992) కోసం ఆయన రాసిన 'సంగీత సాహిత్య సమలంకృతే' గీతాన్ని మనసారా స్మరించుకుందాం.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వాతి కిరణం' సినిమా పూర్తిగా సంగీతం, కళాకారులు, వారి నేపథ్యాలు, మనస్తత్వాలు ఇతివృత్తంగా తెరకెక్కింది. ఈ సినిమా కోసం సినారె మూడు గీతాలను రాశారు. 'శృతి నీవు.. గతి నీవు, ఈ నా కృతి నీవు భారతీ', 'సంగీత సాహిత్య సమలంకృతే', 'ప్రణతి ప్రణతి ప్రణతి.. ప్రణవనాద జగతికి'.. ఈ మూడు పాటలూ వేటికవే మేటి గీతాలు. సంగీత సాహిత్య కేతనాలు. భారతీయ ఆధ్యాత్మిక సంపదకు నిదర్శనాలు.

**పల్లవిజి**

సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే
హే భారతీ.. మనసా స్మరామి
శ్రీ భారతీ.. శిరసా నమామి

**చరణం 1**

వేద వేదాంత వనవాసినీ.. పూర్ణ శశిహాసినీ
నాదనాదాంత పరివేషిణీ.. ఆత్మ సంభాషిణీ ?2
వ్యాసవాల్మీకి వాగ్దాయినీ ?2?
జ్ఞానవల్లీ సముల్లాసినీ%ొ

**చరణం 2**

బ్రహ్మరసనాగ్ర సంచారిణీ.. భవ్య ఫలకారిణీ
నిత్య చైతన్య నిజరూపిణీ.. సత్య సందీపినీ ?2
సకల సుకళా సమున్మేషిణీ ?2?
సర్వరసభావ సంజీవనీ%సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభాషితే

సినారె బహుభాషా కోవిదులు, తెలుగు, ఉర్దూ, ఆంగ్లంతో పాటు సంస్కృత భాషలోనూ పాండిత్యం ఆయన సొంతం. 'స్వాతి కిరణం'లోని సింహభాగం పాటలు సంస్కృత సమాసభరతమై వినిపిస్తాయి. ఈ సినిమా కథావస్తువు గురుశిష్య సంబంధం. గురువు శాస్త్రీయ సంగీతజ్ఞుడు. తన శిష్యుడి అసమాన ప్రతిభను మెచ్చుకుని, ముగ్ధుడు కాకపోగా.. అసూయాపరుడై ఆ చిరంజీవి మరణానికి కారణం అవుతాడు. చివరికి పశ్చాత్తాపం చెందుతాడు. ఇక 'సంగీత సాహిత్య సమలంకృతే' విషయానికి వస్తే గురువు తాళపత్రాల్లో ఉన్న ఒక ప్రాచీన కృతిని స్వరపరుస్తున్న సన్నివేశం కోసం ఈ గీతాన్ని కూర్చగా. దీనిని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గానం చేశారు. కె.వి. మహదేవన్ 'ఖరహర ప్రియ' రాగంలో దీనిని స్వరపరిచారు. ఈ గీతాన్ని పరిశీలిస్తే వాగ్దేవి, వాగ్దాయినీ అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తూ చెప్పిన స్తోత్రంలాగా కనిపిస్తుంది. భారతీయుల ప్రకారం సరస్వతీ దేవి సంగీత సాహిత్యాలకు అధిదేవత. అందుకే 'సంగీత సాహిత్య సమలంకృతే' అంటూ తన కృతిని ప్రారంభించారు కవి. అటు సంగీత పరంగా, ఇటు సాహిత్య పరంగా సమానమైన వర్ణనలతో ఈ గీతంలోని చరణాలను కూర్చారు. పల్లవి మొదలుకుని ప్రతి చరణంలో అది కనిపిస్తుంది. కథ పరంగా సినిమాలో అనంతరామశర్మ (మమ్ముట్టి) ఒక ప్రాచీన కృతిని స్వరపరచాల్సి వస్తుంది. అందుకే సినారె సంస్కృత పదాలతో ఈ పాటను రాశారు. స్వరరాగ పదయోగ సమభూషిత అయిన వాగ్దేవిని 'హే భారతి మనసా స్మరామి/ శ్రీ భారతి శిరసా నమామి' అంటూ వాగ్దేవిని సంగీతాధిదేవతగా స్తుతిస్తూనే, వెంటనే 'వేద వేదాంత వనవాసినీ' అంటూ సాహిత్య పరంగా కీర్తిస్తారు. వేదాలు.. భారతీయ సాహిత్య సంస్కృతులకు తొలి ఆనవాళ్లు, భారతీయ జీవన మూలాలకు పతాకలు! ఆ తర్వాతి పంక్తుల్లో 'నాద నాదాంత పరివేషిణీ' అంటూ సంగీతాత్మకం చేస్తారు. వేదాంత పదానికి సరితూగేట్టు నాదాంతం అనే ప్రయోగం చేశారు సినారె. 'బ్రహ్మరసనాగ్ర సంచారిణీ భవ్యఫలకారిణీ/ నిత్య చైతన్య నిజరూపిణీ సత్య సందీపినీ' అన్న చరణంలో సరస్వతీ దేవి బ్రహ్మ నాలుకపైన నివసిస్తుందని అన్నదానిని ప్రతీకగా చెబుతారు కవి. భవ్యఫలం అనేది కైవల్య పదం అని కవి భావన. ముగింపులో 'సకల సుకళా సమున్మేషిణీ / సర్వరసభావ సంజీవనీ%ొ%' అంటూ వాగ్దేవిని సకల కళా సమున్మేషిణిగా వర్ణిస్తారు కవి. ఆహా! చదువుల తల్లికి ఇంతటి గొప్ప కృతి చదివించిన సినారె పుంభావ సరస్వతే అనిపిస్తారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

**మోచేతికి మంచి సపోర్ట్**

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ఫ్యాడ్ ధర రూ.999**

**దొరుకు చోటు:** https://bit.ly/3VoXy8m

**కాళ్ల తిమ్మిర్లకు చెక్**

**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్'తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ఫుట్‌రెస్ట్ ధర రూ.1549**

**దొరుకు చోటు:** https://bit.ly/4p7aCNw

**మణికట్టు పట్టు తప్పకుండా!**

**20**

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే. ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు రిస్ట్ రెస్ట్ ప్యాడ్స్‌ను వాడొచ్చు. ఈ జెల్ మెమొరీ ఫోమ్ ప్యాడ్స్ ఎలాంటి నొప్పి లేకుండా ఎక్కువసేపు పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి చేతికి చక్కని సపోర్ట్ ఇస్తాయి. టైప్ చేసేటప్పుడు, మౌస్ వాడేటప్పుడు చేతిని ఒకే పొజిషన్‌లో ఉంచుతాయి. దీంతో కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పడదు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం



దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

**ప్రాణాల మీదికి..**

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

**అన్నీ కలిసొస్తేనే..**

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ొ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

**ఆధునిక చికిత్సా పద్ధతులు**

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

**టైమ్ టు థియేటర్**

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

**అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్**

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

**సెకండరీ ప్రివెన్షన్**

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

**అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్**

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామా సిమ్ 2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.

2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే డ్యూయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.



# ఆర్‌ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..

పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్‌ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్‌ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.

# వార్ ఎఫెక్ట్.. కేజీ టమోటా రూ.250, ఉల్లిపాయ 175.. కన్నీళ్లు పెట్టిస్తున్న కూరగాయల ధరలు!




అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో మధ్యప్రాచ్యం రగిలిపోతోంది. ఈ యుద్ధం ప్రభావం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలపై పడుతుంది. ఈ యుద్ధంలో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా అనే దేశాల్లో చమురు, గ్యాస్ కొరత ఏర్పడడంతో వాటి రేట్లు అమాంతం పెరిగిపోయాయి. కొన్ని దేశాల్లో అయితే కూరగాయల రేట్లు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. దుబాయ్‌లో ఏకంగా కేజీ టమోటా రూ.250 పలుకుతోంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించడంతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత ఈ యుద్ధం తీవ్ర మరింత తీవ్రతరం అయింది. అయితే తమ ప్రధాని మరణం తర్వాత ఇరాన్ అమెరికా మిత్ర దేశాలైన గల్ఫ్ కంట్రీస్‌పై దాడులను పెంచింది. దీంతో దుబాయ్ సహా అనేక దేశాలపై మిస్సైల్ల వర్షం కురిపించింది. ఈ ప్రభావం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ద్రవ్యోల్బణం పరిస్థితులకు దారి తీసింది. యుద్ధ వాతావరణంతో దుబాయ్‌లో నిత్యావసర వస్తువుల రేట్లు ఆకాశానంటుతున్నాయి. ఖలీజ్ టైమ్స్ ప్రకారం, అల్ క్వోజ్ నివాసి రిషద్ అహ్మద్ అనే వ్యక్తి స్థానికంగా ఉన్న సూపర్ మార్కెట్‌లో టమోటా ధరలు కిలోగ్రాముకు 10 దిర్హామ్‌లకు అనగా ఇండియన్ కరెన్సీలో రూ. 250గా ఉన్నట్టు తెలిపాడు. అలాగే గత వారం కిలోకు 4 దిర్హామ్‌లు ఉన్న ఉల్లిపాయల ధర ఇప్పుడు కిలోకు 7 దిర్హామ్‌లకు అంటే సుమారు రూ. 175 పెరిగినట్టు పేర్కొన్నాడు. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటి నుంచి అతను తరచూ అల్ అవేర్ మార్కెట్‌కు వెళ్తున్నానని.. కొన్ని రోజుల్లో ధరల్లో భారీ హెచ్చుతగ్గులు చూసినట్టు తెలిపాడు. అయితే, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయనే నివేదికలు బయటకి రావడంతో ధరలను నియంత్రించడానికి దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ చర్యలు తీసుకుంది. దేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తుల ధరల తనిఖీ చేపట్టింది.

**ఆమోదం లేకుండా ధరలు పెంచకూడదు.**

నివేదిక ప్రకారం, ఖూజులోని తొమ్మిది కీలక వస్తువులను నియంత్రణ ధరలకే విక్రయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీటిలో వంట నూనెలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, బియ్యం, చక్కెర, పౌల్ట్రీ, పప్పుధాన్యాలు, బ్రెడ్ గోధుమలు ఉన్నాయి. మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఈ వస్తువుల ధరలను పెంచకూడదని. ఖూజు అంతటా అవసరమైన వస్తువులు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.

# డేంజర్ జోన్‌లో యూపీఐ వినియోగదారులు.. ఫోన్‌లో కొత్త టూల్‌కిట్.. క్షణాల్లో బ్యాంకు అకౌంట్ ఖాళీ!




ప్రస్తుతం డిజిటల్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పుడు సరికొత్త టూల్ తో యూపీఐ మోసాలకు పాల్పడుతున్నారు మోసగాళ్లు. ఈ యూపీఐ మోసం అనేది సాధారణంగా ఒక మొబైల్‌లో ఉండే సిమ్ ఆధారంగా బ్యాంకు ఖాతా లింకైన తర్వాతే యూపీఐ పేమెంట్ ప్రాసెస్ చేస్తుంది. కానీ ఈ కొత్త రకం మోసం కారణంగా కొందరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఆన్‌లైన్ చెల్లింపుల పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా మీ అకౌంట్ ఖాళీ కావడం ఖాయమంటున్నారు నిపుణులు. ఎంత టెక్నాలజీని వాడిని మోసగాళ్లు సరికొత్త దారులు వెతుక్కుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. సాధారణంగా ఒక మొబైల్‌లో ఉండే సిమ్ ఆధారంగా బ్యాంకు ఖాతా లింకైన తర్వాతే యూపీఐ పేమెంట్ ప్రాసెస్ చేస్తుంది. కానీ ఈ కొత్త రకం మోసం కారణంగా కొందరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సరికొత్త మోసం వెలుగులోకి వచ్చింది. ఇదే డిజిటల్ లుటేరా. ఇది సరికొత్త దాడి. ఆపరేటింగ్ సిస్టమ్‌నే మార్చేసి, సిమ్, యాప్ సిగ్నేచర్ వంటివి పనికిరాకుండా చేయడం అని సైబర్ ఇంటెలిజెన్స్ సంస్థ క్లౌడ్‌సెక్ వెల్లడించింది.

**డిజిటల్ లుటేరా టూల్‌కిట్ అంటే ఏంటి?**

ఈ టూల్‌కిట్ ఫోన్‌లోని యుపిఐతో లింక్ అయిన పేమెంట్ సిస్టమ్‌లను టార్గెట్ చేస్తుంది. ఆండ్రాయిడ్ ఫోన్ సిస్టమ్‌లో ఈ టూల్‌కిట్ రన్ అయి సెక్యూరిటీ చెక్‌లను బైపాస్ చేస్తుంది. పేమెంట్ యాప్ సిగ్నేచర్ అసలు మారదు. అందుకే సెక్యూరిటీ సిస్టమ్‌లు దీన్ని గుర్తించలేవు. దీంతో దాదాపు యూజర్ గమనించకుండానే బ్యాంక్ అకౌంట్ యాక్సెస్ పొందవచ్చు.జశ్రీశీబఒూజుఖ అనే సైబర్ సెక్యూరిటీ కంపెనీ ఇటీవల ఆండ్రాయిడ్ ఫోన్లలో కొత్త ముప్పు గురించి ఒక రిపోర్ట్ విడుదల చేసింది. ఈ రిపోర్ట్‌లో "డిజిటల్ లుటేరా" అనే టూల్‌కిట్ యుపిఐ పేమెంట్ ప్రక్రియను హైజాక్ చేస్తుందని హెచ్చరించింది.సైబర్ సెక్యూరిటీ సంస్థ జశ్రీశీబఒూజుఖ నివేదిక ప్రకారం, ఈ టూల్ సహాయంతో బ్యాంకింగ్ లేదా పేమెంట్ యాప్‌లను మార్చకుండా కూడా బాధితుడి UPI అకౌంట్‌ను మరో డివైస్‌లో నమోదు చేసి నియంత్రించే అవకాశం ఉందని వెల్లడించింది. దీనివల్ల బాధితుడి ఖాతా నుంచి డబ్బు అక్రమంగా తీసుకునే ప్రమాదం ఉంటుందని తెలిపింది.

**ఈ మోసం సాధారణంగా ఇలా ప్రారంభమవుతుంది:**

హ్యాకర్లు ట్రాఫిక్ ఫైన్ నోటీస్ లేదా వివాహ ఆహ్వానం వంటి రూపంలో కనిపించే ఒక ూూఖ ఫైల్‌ను పంపిస్తారు. బాధితుడు దాన్ని ఇన్‌స్టాల్ చేస్తే, ఆ యాప్ ఫోన్‌లోని SMS అనుమతులను పొందుతుంది. తర్వాత హ్యాకర్లు తమ ఫోన్‌లో ప్రత్యేక ూఅఒతీశీఱ టూల్స్ ఉపయోగించి సిస్టమ్ లెవల్ ఐడెంటిటీ, ూమీ కార్యకలాపాలను మార్చేస్తారు. దీంతో బ్యాంక్‌కు వెళ్లాల్సిన రిజిస్ట్రేషన్ మెసేజీలు మధ్యలోనే అడ్డుకుంటారు. ూలను హ్యాకర్లు నియంత్రించే టెలిగ్రామ్ ఛానళ్లకు పంపిస్తారు. అదే సమయంలో బాధితుడి ఫోన్‌లో "ూమీ పంపినట్లు" నకిలీ ఎంట్రీలు కూడా చూపిస్తారు. దీంతో బాధితుడి SIM కార్డ్ అదే ఫోన్‌లో ఉన్నప్పటికీ, UPI అకౌంట్‌ను మరో డివైస్‌లో నమోదు చేసి నియంత్రించగలరు

**ఎందుకు ప్రమాదకరం?**

మునుపటి మోసాల్లో హ్యాకర్లు బ్యాంకింగ్ యాప్‌లను మార్చేవారు. అందువల్ల అవి గుర్తించడం సులభంగా ఉండేది. కానీ "డిజిటల్ లూటేరా"లో యాప్‌ను తాకకుండా ఆపరేటింగ్ సిస్టమ్ స్థాయిలో మోసం జరుగుతుంది. ప్రతి నెల బిలియన్ల లావాదేవీలు జరిగే UPI వ్యవస్థలో SIM-bindingను భద్రతకు ముఖ్య ఆధారంగా భావిస్తారు. అయితే ఈ విధమైన పద్ధతులు ఉపయోగిస్తే ూలను పట్టుకోవడం, UPI PIN రీసెట్ చేయడం, వెంటనే మోసపూరిత లావాదేవీలు చేయడం సాధ్యమవుతుందని జశ్రీశీబఒూజుఖ హెచ్చరించింది.

# పీఎం కిసాన్ లబ్దిదారులకు గుడ్ న్యూస్.. రూ.2 వేలు అకౌంట్లోకి వచ్చేశాయి.. చెక్ చేస్కోండి..



పీఎం కిసాన్ నిధులను ప్రధాని మోదీ ఇవాళ విడుదల చేశారు. అస్సోంలోని గువహతిలో జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి డబ్బులను విడుదల చేశారు. దీంతో రైతులందరికీ అకౌంట్లోకి రూ.2 వేలు జమ అయ్యాయి. రైతులు ఎప్పటినుంచో ఈ నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ లబ్దిదారులకు శుభవార్త అందించింది. 22వ విడత నిధులను కొద్దిసేపటి క్రితం విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అస్సోంలోని గువహతిలో జరిగిన కార్యక్రమంలో మోదీ బటన్ నొక్కి నిధులను రిలీజ్ చేశారు. దీంతో ఒక్కొక్క లబ్దిదారుడి అకౌంట్లో రూ.2 వేల జమ అయ్యాయి. ఇవాళ రైతుల బ్యాంక్ అకౌంట్లలో ఈ నిధులు జమ కానున్నాయి. దేశవ్యాప్తంగా 93.2 మిలియన్లకుపైగా రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.18,640 కోట్లకుపైగా బదిలీ చేశారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రైతులకు రూ.4.27 లక్షల కోట్లను ప్రభుత్వం అందించింది.

**ఇవి పూర్తి చేసి ఉంటేనే అకౌంట్లోకి డబ్బులు**

పీఎం కిసాన్ లబ్దిదారులు నగుదును అందుకోవాలంటే తప్పనిసరగా ఈకేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇక బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ కార్డు లింక్ అయి ఉండాలి. ప్రభుత్వ పత్రాలతో భూమి రికార్డులను నమోదు చేసి ఉండాలి. బ్యాంక్ అకౌంట్ యాక్టివ్‌గా ఉండి ఉండాలి. ల్యాండ్ రికార్డుల సమస్యలు ఉండకూడదు. ఓటీపీ, నోటిఫికేషన్ల కోసం మొబైల్ నెంబర్‌ను అప్డేట్ చేసుకుని ఉండాలి. దీంతో మీ బ్యాంక్ అకౌంట్లో పీఎం కిసాన్ నిధులు పడగానే మీ మొబైల్‌కు మెస్సేజ్ వస్తుంది. దీని వల్ల మీ అకౌంట్లో డబ్బులు పడ్డాయో.. లేదో తెలిసిపోతుంది.

**డబ్బులు పడ్డాయో.. లేదో చూసుకోవచ్చు..**

మీకు పీఎం కిసాన్ డబ్బులు వచ్చాయో.. లేదో స్టేటస్ చేసుకోవచ్చు

ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్ సైట్ ష్ట్రజూం://pmkisan.gov.in/లోకి వెళ్లండి

హోమ్ పేజీలో Know Your Status ఆప్షన్‌పై క్లిక్ చేయండి

పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయండి

మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయండి

ఆ తర్వాత ఇనాస్టాల్‌మెంట్ డీటైల్స్‌లో 22వ విడత సెలక్ట్ చేసుకోండి

అక్కడ మీ బ్యాంక్ అకౌంట్ డీటైల్స్‌తో పాటు మీకు డబ్బులు పడ్డాయో.. లేదో స్టేటస్ తెలుస్తుంది

**మీ పేరు ఉందో.. లేదో చేసుకోండి**

పీఎం కిసాన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్‌లోకి వెళ్లి బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో.. లేదో తెలుసుకోండి. మీ పేరు ఉంటేనే అకౌంట్లలో నిధులు జమ అవుతాయి. ఇటీవల కొంతమంది అనర్హుల పేర్లను కేంద్రం తొలగించింది. దీంతో బెనిఫిషియరీ లిస్ట్ ఛ్టటక్ చేసుకోండి. అందులో మీ పేరు ఉండి కేవైసీ పూర్తి చేసి ఉంటే అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి.

# గ్యాస్ కొరతపై కేంద్రం మరో కీలక అప్డేట్.. 24 గంటల పాటు సరఫరా.. ఆందోళన లేనట్లే..



దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ కొరత దేశంలో లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. 24 గంటలపాటు పీఎన్జీ సరఫరా చేస్తామని, ప్రజలకు దీనికి కనెక్షన్ మార్చుకోవాలని సూచించింది. ఇంకా ఏమన్నారంటే.. దేశంలో వంటగ్యాస్ కొరతపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక ప్రకటన చేసింది. దేశంలో గ్యాస్ కొరత లేదని ప్రకటన జారీ చేసింది. వంటగ్యాస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరం లేకపోయినా ఆందోళన పడి బుక్ చేసుకోవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలో ఇంధన కొరత, ప్రజల్లో నెలకొన్న ఆందోళనలపై స్పందించారు. గ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నట్లు, ప్రస్తుతం కంట్రోల్‌లోనే ఉందని స్పష్టం చేశారు.

**24 గంటల పాటు సరఫరా**

ఎల్పీజీకి బదులు పీఎన్‌జీని ప్రజలు ఉపయోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. 24 గంటల పాటు పీఎన్‌జీని సరఫరా చేస్తున్నట్లు తెలిపింది. దేశంలో గ్యాస్ ఉత్పత్తి 32 శాతం పెరిగిందని, మార్చి 5తో పోలిస్తే పరిస్థితి మెరుగుపడిందని స్పష్టం చేసింది. దేశీయంగా ఉత్పత్తి పెరిగిలందని, ఎల్పీజీపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని క్లారిటీ ఇచ్చింది. ప్రజలు పీఎన్‌జీ కనెక్షన్లు తీసుకుంటే మంచిదని సూచించింది. రాష్ట్రాలు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని, అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించింది. పెట్రోలియం కొరత లేదని, ప్రజలు ప్యానిక్ అవ్వొద్దని సూచనలు జారీ చేసింది. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తి భారీగా పెరుగుతున్నందన కొరత ఉండదని తేల్చిచెప్పింది. ప్రజలు ఆందోళన చెందుతూ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కొరత మరింత పెరిగే అవకాశం ఉన్న క్రమంలో కేంద్రం ఈ ప్రకటన జారీ చేసింది.

**భయాందోళన చెందాల్సిన అవసరం లేదు**

దేశంలో వంట గ్యాస్ డిమాండ్ సరళి మారిపోయిందని, ఇది భారీ భయాందోళనలకు గురిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది. యుద్ధానికి ముందు సగటున 55.7 లక్షల ఎల్పీజీ బుకింగ్‌లు అయ్యేవని, అయితే ఇప్పుడు రోజుకు 75.7 లక్షలకు పెరిగాయని స్పష్టం చేసింది. ప్రజల్లో భయాందోళన ఎలా ఉందో చెప్పడానికి ఇదే ఒక నిదర్శనమని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ అన్నారు. పుకార్లు వ్యాప్తి చేయవద్దని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ప్రజలకు తాను విజ్ఞప్తి చేయాలనుకుంటున్నట్లు ఆమో అన్నారు. కాగా దేశంలో వాణిజ్య సిలిండర్ కొరత ఉంది. దీని వల్ల ప్రధాన నగరాల్లో హోటల్స్ మూత పడుతున్నాయి. ఇంకా కొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో ఆహార పదార్థాలు లభించక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రావొచ్చు.

# ట్రైన్ల చివరి బోగీపై ఉండే X సింబల్ వెనుక ఇంత సీక్రెట్ ఉందా..? తెలిస్తే పక్కా ఆశ్చర్యపోతారు




ఇండియాలో రైళ్లల్లో ప్రయాణించే ప్రజల సంఖ్య లక్షల్లోనే ఉంటుంది. తరచూ లక్షలాది మంది రైళ్ల ద్వారా తమ ప్రయాణాలను సాగిస్తూ ఉంటారు. అయితే రైలు చివరి బోగీ వెనుక ॠ అనే సింబల్ అందరూ చూసే ఉంటారు. దీని వెనుక అనేక సీక్రెట్ ఉంది. అదేంటంటే.. ప్రతీఒక్కరూ ఒక్కసారైనా ఎప్పుడో ఒకసారి రైళ్లల్లో ప్రయాణించి ఉంటారు. ఇక రైళ్లు పట్టాలపై వెళ్లుతున్నప్పుడు లేదా బయల్దేరే సమయంలో చూసే ఉంటారు. ఇలాంటప్పుడు రైళ్లపై ఉండే అనేక సంకేతాలను మీరు చూసుంటారు. వాటికి అర్థమేంటి అనేది తెలియక వదిలేస్తూ ఉంటారు. కొంతమంది వాటికి అర్థం ఏంటనేది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే.. మరికొంతమంది మనకు అవసరం లేదు కదా అని పట్టించుకోవడం మానేస్తారు. అయితే రైళ్లల్లో చివరి బోగీ వెనుక మీరు x అనే గుర్తు చూసే ఉంటారు. తెలుపు లేదా పసుపు రంగులో ఇది ఉంటుంది. దీనికి అసలు అర్థమేంటో మీకు తెలుసా.. దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

**భద్రత కోసం..**

ట్రైన్లో చివరి బోగి వెనుక ఈ సింబర్ ముద్రించడం వెనుక అర్థమేంటి అంటే.. ఒకవేళ ప్రయాణం మధ్యలో బోగీలు విడిపోతే దీని ద్వారా తెలుసుకోవచ్చు. చివరి బోగీ రైలు నుంచి విడిపోయి పట్టాల మధ్యలో నిలిచిపోతే అదే పట్టాలపై వచ్చే రైలుకు ఢీకొట్టుకుని ప్రమాదాలు జరుగుతాయి. దీంతో చివరి బోగీ వెనుక ॠ అని రాయడం వల్ల ఒకవేళ బోగీ మధ్యలో విడిపోయినా తెలుసుకోవచ్చు. అదే ఎలాంటి గుర్తు లేకపోతే బోగీ మిస్ అయిందా.. లేదా అనేది అధికారులు తెలుసుకోలేరు. అందుకే ట్రైన్ స్టేషన్ దాటి వెళ్లేటప్పుడు చివరి బోగీ వెనుక ॠ సింబల్ ఉందా.. లేదా అనేది స్టేషన్ మాస్టర్ గమనిస్తారు. ఈ గుర్తు ఉంటే ట్రాక్ ఖాళీగా ఉందని, వేరే ట్రైన్లను పంపవచ్చని అధికారులకు అర్థమవుతోంది. ఒకవేళ చివరి బోగీ వెనుక ॠ సింబల్ లేకపోతే మధ్యలో బోగీ విడిపోయిందనే నిర్ధారణకు వస్తారు. వెంటనే పై అధికారులకు స్టేషన్ మాస్టర్ సమాచారం అందించి ఆ పట్టాలపై వేరే ట్రైన్ రాకుండా దారి మళ్లిస్తారు.

**రాత్రి పూట ఎలా అంటే..?**

ఇక పగటిపూట బోగీ వెనుక ఉంటే సింబల్ కనిపిస్తుంది. అదే సాయంత్రం, రాత్రి వేళల్లో కనిపించదు. అలాంటి సమయంలో రైలు వెనుక భాగంలో ఒక రెడ్ లైట్ ఎప్పుడూ వెలుగుతూ ఉంటుంది. దీనిని బట్టి స్టేషన్ మాస్టర్ నిర్ధారించుకుంటారు. రైలు చివరి బోగీ వెనుక LV అని రాసి ఉండటం మీరు చూసి ఉంటారు. దీనికి అర్థం లాస్ట్ వెహికల్. అంటే ఇదే చివరి బోగీ అని అర్థం. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడం, రైల్వే భద్రత కోసం ఈ సింబల్స్ ఉపయోగపడతాయి. ఎప్పటినుంచో రైల్వే వ్యవస్థల్లో ఈ సింబల్స్ ద్వారా భద్రతను నిర్ధారించే ప్రాసెస్ నడుస్తోంది.

# ఇంట్లోనే కూర్చుని నెలకు రూ.20 వేల సంపాదన.. దీని గురించి మీకు తెలుసా?

డబ్బులు సంపాదించేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. కొందరు కష్టపడి డబ్బులు సంపాదిస్తుంటే మరి కొందరు ఏ మాత్రం కష్టపడకుండానే నెలనెల డబ్బులు వస్తాయి. అయితే కష్టపడకుండా నెలనెలా వస్తాయా? ఇది నిజమే. ఇలా చేశారంటే చాలు ఇంట్లోనే కూర్చుని నెలకు 20 వేల రూపాయలు అందుకోవచ్చు.. ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత ఆదా చేసి సురక్షితమైన రాబడిని నిర్ధారించే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. తద్వారా వారు గణనీయమైన కార్పస్‌ను కూడబెట్టుకోవచ్చు. పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులను నివారించవచ్చు. కొంతమంది తమ వృద్ధాప్యంలో క్రమం తప్పకుండా ఆదాయం పొందాలనే ఆశతో కూడా పెట్టుబడి పెడతారు. ఈ విషయంలో పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు కూడా ప్రాచుర్యం పొందాయి. పోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ూజూూ) ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్ల కోసం. చాలా బ్యాంక్ ఖీణల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది.

**ప్రభుత్వం పెట్టుబడులపై భద్రతా హామీ:**

పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల అతి ముఖ్యమైన లక్షణం ఏమిటంటే వాటిలో చేసే ప్రతి పెట్టుబడికి ప్రభుత్వమే భద్రతను హామీ ఇస్తుంది. పోస్ట్ ఆఫీస్



సీనియర్ సిటిజన్ సేవింగ్స్ పథకం ప్రధాన బ్యాంకులు అందించే ఖీణల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఇది మాత్రమే కాదు, ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం వల్ల నెలకు రూ.20,000 వరకు సాధారణ ఆదాయం కూడా లభిస్తుంది. ఈ ప్రభుత్వ పథకంలో పెట్టుబడులను కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు.

**బలమైన వడ్డీ రేటు**

అందించే వడ్డీ రేటు విషయానికొస్తే ప్రభుత్వం జనవరి 1, 2024 నుండి పెట్టుబడిదారులకు ఆకట్టుకునే 8.2% వడ్డీ రేటును అందిస్తోంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకం సాధారణ ఆదాయాన్ని, సురక్షితమైన పెట్టుబడిని అందించడమే కాకుండా, పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ గరిష్ట పెట్టుబడి పరిమితి రూ.30 లక్షలు. పదవీ విరమణ తర్వాత ఆర్థిక దృఢత్వాన్ని కాపాడుకోవడంలో ఈ పోస్ట్ ఆఫీస్ పథకం చాలా సహాయకారిగా ఉంటుంది. 60 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ వ్యక్తితోనైనా లేదా జీవిత భాగస్వామితోనైనా ఉమ్మడి ఖాతాను తెరవవచ్చు.

ఈ పథకం కింద కొన్ని సందర్భాల్లో వయో సడలింపులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఉదాహరణకు, ఎ౦ూ గ్రహీత ఖాతా తెరిచే సమయంలో 55 సంవత్సరాల కంటే ఎక్కువ, 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండవచ్చు. పదవీ విరమణ చేసిన రక్షణ సిబ్బంది 50 సంవత్సరాల కంటే ఎక్కువ, 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉంటే పెట్టుబడి పెట్టవచ్చు. కానీ కొన్ని షరతులు వర్తిస్తాయి.

**మెచ్యూరిటీకి ముందే ఖాతాను మూసివేయడం:**

పోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడానికి మెచ్యూరిటీ వ్యవధి ఐదు సంవత్సరాలు. అంటే ఈ పథకం పూర్తి ప్రయోజనాలను పొందాలంటే మీరు ఐదు సంవత్సరాలు పెట్టుబడి పెట్టాలి. అయితే ఈ కాలానికి ముందు ఖాతా మూసివేస్తే ఖాతాదారుడు నిబంధనల ప్రకారం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మీరు సమీపంలోని ఏదైనా పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించడం ద్వారా మీ ూజూూ ఖాతాను సులభంగా తెరవవచ్చు. ఇందులో పెట్టుబడిదారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ ప్రకారం రూ.1.5 లక్షల వరకు వార్షిక పన్ను మినహాయింపుకు అర్హులు.



# పీరియాడిక్ డ్రామాతో మలయాళ క్రేజీ స్టార్!

**విభిన్నమైన క్రైమ్ కామెడీ యాక్షన్ డ్రామాలతో దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న మలయాళ ఇండస్ట్రీలో యంగ్ స్టార్ టొవినోథామస్ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నాడు.**

మలయాళ ఇండస్ట్రీ కథబలమున్న సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన విషయం తెలిసిందే. విభిన్నమైన క్రైమ్ కామెడీ యాక్షన్ డ్రామాలతో దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న మలయాళ ఇండస్ట్రీలో యంగ్ స్టార్ టొవినోథామస్ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నాడు. సూపర్ హీరో స్టోరీతో చేసిన -మిన్నల్ మురళీ-, కేరళ వరదల నేపథ్యంలో తెరకెక్కిన -2018-, యాక్షన్ అడ్వెంచర్ మూవీ -ఏఆర్ ఎమ్, స్కై మార్షల్ యాక్షన్ థ్రిల్లర్ -ఐడెంటిటీ-, లోక చంద్ర చాప్టర్ 1- వంటి విభిన్నమైన సినిమాలతో మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి పేరు తెచ్చుకున్నాడు. ాశ్రీంశీ =ఝుఽ - తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. ఎప్పుడూ విభిన్నమైన కథలు ఎంచుకుంటూ కొత్త తరహా సినిమాలకు శ్రీకారం చుట్టే టొవినో థామస్ ఇప్పుడు మరో పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు తెరలేపాడు. అదే -పల్లి చట్టంబి-. డిజో జోస్ ఆంటోనీ దర్శకుడు. -జన గన మన-, మలయాళీ ఫ్రమ్ ఇండియా వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న డిజో జోస్ ఆంటోనీ ఈ సారి 1950, 1960ల నేపథ్యంలో సాగే కథని ఎంచుకుని టివినో థామస్‌తో ఈ మూవీని చేస్తున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతున్న మూవీ ఇది. ాశ్రీంశీ =ఝుఽ - ఫోటోటాక్ : లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్ దీన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నౌఫల్, బ్రిజేష్, చాణక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ మోషన్ పోస్టర్‌ని తాజాగా టీమ్ విడుదల చేసింది. టొవినో వాయిస్‌తో మొద లైన మోషన్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వైట్ లుంగీ, మెరూన్ కలర్ షర్ట్ ధరించి, బారు మీసాలతో టొవినో పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్న తీరు సినిమాకు మంచి క్రేజ్‌ని తెచ్చి పెడుతోంది. మోషన్ పోస్టర్‌లోని విజువల్స్ చూస్తుంటే -పల్లి చట్టంబి- మరో కంటెంట్ డ్రివెన్ మూవీ అని స్పష్టం చేస్తోంది. ాశ్రీంశీ =ఝుఽ - సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే.. 1950,1960 నేపథ్యంలో సాగే కథగా దీన్ని దర్శకుడు డిజో జోస్ ఆంటోనీ తెరకెక్కిస్తున్నట్టుగా తెలుస్తోంది. మోషన్ పోస్టర్‌లో టొవినో సీరియస్ లుక్, తన స్క్రీన్ ప్రజెన్స్ మూవీపై అంచనాల్ని పెంచేస్తోంది. పైగా ఈ మూవీని మలయాళంతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో కంటెంట్ ప్రధానంగా రూపొందుతున్న ఈ మూవీ రిలీజ్ డేట్‌ని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు.

# సమ్మర్ నుంచి మెగాస్టార్ బరిలోకి!

**మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో**

**-మనశంకరవరప్రసాద్ గారు- తో మరో బ్లాక్ బస్టర్ జమ అయింది.**

**సమ్మర్ నుంచి మెగాస్టార్ బరిలోకి!**



మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో -మనశంకరవరప్రసాద్ గారు- తో మరో బ్లాక్ బస్టర్ జమ అయింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన సినిమా సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది. ఇప్పటికే సినిమా 200 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. చాలా చోట్ల సినిమా బ్రేక్ ఈవెన్ అయిపోయింది. దీంతో నిర్మాతలు సహా అంతా సంతోషంగా కనిపిస్తున్నారు. గ్రాండ్ గా సక్సెస్ ఈవెంట్ కూడా ప్లాన్ చేస్తున్నారు. ఈ వేసవిలో చిరంజీవి నటించిన మరో చిత్రం -విశ్వంభర- కూడా రిలీజ్ అయిపోతుంది. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడింది.

కానీ సమ్మర్ లో ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మరి చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్ సంగతేంటి? అంటే అందుకు సమయం ఆసన్నమవుతుంది. మార్చి లేదా ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని శ్రీకాంత్ ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల నాని హీరోగా -ది ప్యారడైజ్- తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 70 శాతానికి పైగా పూర్తయింది. పెండింగ్ షూటింగ్ మరో రెండు నెలల్ఓ పూర్తి కానుందని సమాచారం. ఈ నేపథ్యంలోనే శ్రీకాంత్ సినిమాను లైన్ లో పెడుతున్నాడు.

ది ప్యారడైజ్ కు ముందే చిరంజీవి సినిమా ప్రకటన వచ్చింది. కానీ తాత్కలికంగా చిరు ప్రాజెక్ట్ ను పక్కనబెట్టి నానితో ముందుకెళ్లారు. చిరంజీవికి కూడా వేర్వేరు కమిట్ మెంట్లు ఉండటంతో? శ్రీకాంత్ ని హోల్డ్ లో పెట్టారు. -ది ప్యారడైజ్- ముగింపు దశకు చేరుకోవడం, చిరంజీవి నటించిన -మన శంకరవర ప్రసాద్ గారు- రిలీజ్ అవ్వ డం..-విశ్వంభర- షూటింగ్ పూర్తవ్వడంతో? తదుపరి పూర్తి చేయాల్సింది శ్రీకాంత్ ప్రాజెక్ట్ కావడంతో సంసి ద్ధమవుతున్నారు. -విశ్వంభర-కు సంబంధించి చిరంజీవి డబ్బింగ్ పనులు పూర్తి చేయాలి.

అలాగే ఆ సినిమా రిలీజ్ సమయంలో ప్రచారంలో జాయిన్ అవ్వాలి. ఆ రెండు పనులు కూడా పూర్తి చేస్తే చిరు పూర్తిగా ఆ ప్రాజెక్ట్ నుంచి రిలీవ్ అయినట్లే. నానితో శ్రీకాంత్ తెరకెక్కించేది కూడా భారీ యాక్షన్ థ్రిల్లరే. -రాక్షసుడు- తరహా కాన్సెప్ట్ అని ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఈ సినిమాకు సంబంధించి చిరంజీవి గత చిత్రాలకంటే ఎక్కువ కష్ట పడాలి. చిరంజీవి లుక్ పరంగా మార్పు తీసుకొచ్చింది కూడా ఈ సినిమా కోసమేనని ఇప్పటికే ప్రచారంలో ఉంది. మెగాస్టార్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనే ప్రత్యేకమైన చిత్రంగా శ్రీకాంత్ ప్రాజెక్ట్ నిలుస్తుందనే టాక్ ఫిలిం సర్కిల్స్ లో నడుస్తోంది.

# బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే..

**ఈ ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమాలు కాసుల వర్షం కురిపించాయి. పెద్ద హీరోలతో పాటు మీడియం రేంజ్ హీరోలు కూడా తమ సత్తా చాటుతూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచారు.**



సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే..ఈ ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమాలు కాసుల వర్షం కురిపించాయి. పెద్ద హీరోలతో పాటు మీడియం రేంజ్ హీరోలు కూడా తమ సత్తా చాటుతూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచారు. పండుగ సెలవులను పక్కాగా వాడుకుంటూ, విడుదలైన వారం రోజుల్లోనే మెజారిటీ సినిమాలు సేఫ్ జోన్‌లోకి వచ్చేయడం విశేషం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ప్రస్తుత కలెక్షన్ల ట్రెండ్ చూస్తుంటే సంక్రాంతి విన్నర్స్ ఎవరనేది క్లియర్‌గా అర్థమవుతోంది.ముందుగా మెగాస్టార్ చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద ఊరమాస్ విధ్వంసం సృష్టించింది. ఈ సినిమా సుమారు 122 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బరిలోకి దిగగా, కేవలం 6 రోజుల్లోనే ఆ మార్కును దాటేసింది. దాదాపు 26.93 కోట్ల లాభాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. వింటేజ్ చిరు కామెడీకి ఆడియన్స్ బ్రహ్మరథం పడుతుండటంతో లాంగ్ రన్ లో ఈ లెక్క ఇంకా పెరిగే అవకాశం ఉంది.ఇక ఈ సంక్రాంతికి అసలైన ట్విస్ట్ ఇచ్చింది నవీన్ పొలిశెట్టి సినిమా. ఆయన నటించిన 'అనగనగా ఒక రాజు' కేవలం 4 రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని అందరినీ షాక్ కు గురిచేసింది. 28 కోట్ల టార్గెట్‌తో వచ్చిన ఈ సినిమా, ఇప్పటివరకు 37.59 కోట్ల షేర్ సాధించి సూపర్ హిట్ స్టేటస్ అందుకుంది. సుమారు 9.57 కోట్ల లాభాలను ఖాతాలో వేసుకున్న నవీన్, తన కామెడీ టైమింగ్‌తో యూత్‌ను ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయ్యారు.శర్వానంద్ నటించిన 'నారి నారి నడుమ మురారి' కూడా సైలెంట్‌గా వచ్చి డీసెంట్ హిట్‌గా నిలిచింది. 10.25 కోట్ల వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో రిలీజైన ఈ సినిమా, 7 రోజుల్లో గమ్యాన్ని చేరుకుంది. ఇప్పటివరకు వరల్డ్ వైడ్ గా 11.29 కోట్ల షేర్ వసూలు చేసి, సుమారు 1.04 కోట్ల లాభంతో కొనసాగుతోంది. అన్ని ఏరియాల్లోనూ బ్రేక్ ఈవెన్ దాటేయడంతో, డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ జోన్ లోకి వచ్చేశారుట్రేడ్ అనలిస్టుల సమాచారం ప్రకారం, ఈ సినిమాలన్నీ దాదాపుగా అంచనాలను అందుకున్నాయి. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిరు సినిమాకు మాస్ ఆడియన్స్, నవీన్ సినిమాకు యూత్, శర్వానంద్ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ తోడవ్వడం ఈ విజయాలకు ప్రధాన కారణం. గత ఏడాది సంక్రాంతితో పోలిస్తే, ఈసారి సక్సెస్ రేటు చాలా ఎక్కువగా ఉండటం ఇండస్ట్రీకి శుభపరిణామం అని చెప్పవచ్చు.ఏదేమైనా ఈ సంక్రాంతి సీజన్ ముగిసే సమయానికి బయ్యర్లంతా హ్యాపీగా ఉన్నారు. రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా తనదైన శైలిలో వసూళ్లను రాబడుతుండగా, ప్రభాస్ రాజాసాబ్ మాత్రం టార్గెట్ విషయంలో చాలానే వెనుకబడింది. ఆ సినిమా ఇంకా దాదాపు 40% శాతం వెనక్కి తీసుకు రావాల్సి ఉంది. ఇక మిగిలిన వర్కింగ్ డేస్‌లో ఈ సినిమాలు ఎలా హోల్డ్ చేస్తాయో చూడాలి.

# మినీ డ్రెస్ లో బుట్టబొమ్మ అందాలు!



ఇకపోతే ప్రస్తుతం ఈమె ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, రాజకీయ నాయకుడు విజయ్ దళపతి ఆఖరి చిత్రం 'జననాయగన్' చిత్రంలో నటిస్తోంది. దీఎ: మీుఒష్త్రబ =వఎఎఎ । 20 జీుఅ 2026 4:14్రావీ ూష్ఠ్రుతీవ: 2010లో మిస్ యూనివర్స్ ఇండియా అందాల పోటీలలో పాల్గొన్న పూజా హెగ్డే.. 2012లో వచ్చిన 'ముగమూడి' అనే తమిళ చిత్రం ద్వారా నటన రంగ ప్రవేశం చేసింది. అటు తెలుగులో 2014లో నాగచైతన్య హీరోగా నటించిన 'ఒక లైలా కోసం' అనే సినిమాలో నటించి తన పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అదే ఏడాది ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ తో కలిసి 'ముకుందా' అనే సినిమాలో నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న సమయంలోనే హిందీలో 2016లో హృతిక్ రోషన్ సరసన మోహెంజోదారో సినిమా ద్వారా హిందీ రంగ ప్రవేశం చేసింది. ాశ్రీంశీ =ఝుఽ - తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. ఇకపోతే ప్రస్తుతం ఈమె ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, రాజకీయ నాయకుడు విజయ్ దళపతి ఆఖరి చిత్రం 'జననాయగన్' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది జనవరి 9వ తేదీన విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ జాప్యం వల్ల విడుదల ఆలస్యం అవుతుంది. ఇంకా ఈ సినిమా విడుదల తేదీ పై క్లారిటీ వెలువడలేదు. మరొకవైపు ఈమెకు సంబంధించిన ఒక విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. పూజ హెగ్డే మాట్లాడుతూ.. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఒక స్టార్ హీరో నా క్యారవాన్ లోకి వచ్చి నాపై చేయి వేశాడు. ఆ సమయంలో ఏం చేయాలో తెలియలేదు. అలా అని సైలెంట్ గా ఉండిపోలేదు. ఆ స్టార్ హీరో చెంప చెల్లుమనిపించాను. ఇక అదే సినిమాలో ఆ స్టార్ హీరో తో నాకు కొన్ని సన్నివేశాలు ఉన్నా.. డూపు పెట్టి సన్నివేశాలు కంప్లీట్ చేశాము .ఇక ఆ తర్వాత నుంచి అతడితో కలిసి నేను స్క్రీన్ షేర్ చేసుకోలేదు" అంటూ పూజా హెగ్డే తెలిపింది. అయితే ఇది ఆమె స్వయంగా తెలిపిందా లేక ఎవరైనా ఆమె ఐడి పై ఇలా కామెంట్లు చేశారా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ాశ్రీంశీ =ఝుఽ - ఫోటోటాక్ : లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్ మరొకవైపు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పూజా హెగ్డే షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. మినీ డ్రెస్ ధరించి మెట్లపై స్టైలిష్ లుక్ లో ఫోటోలకు ఫోజులిచ్చింది. స్టన్నింగ్ లుక్ లో పూజా హెగ్డే షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బుట్టబొమ్మ ఎప్పుడూ తన అందంతో అభిమానులను ఆకట్టుకుంటుంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె తన ఫిట్నెస్ గురించి తాను తీసుకునే ఫుడ్ డైట్ గురించి చెప్పుకొచ్చింది. నేను ప్రతిరోజు పండ్లు తీసుకుంటాను. అలాగే రోటీ , సబ్జీ, చేపలు అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా ఇంట్లో తయారు చేసింది ఏదైనా సరే నేను ఇష్టంగా తింటాను. ముఖ్యంగా నాకు పిజ్జా అంటే ఇష్టం. కానీ కాఫీ , సలాడ్ వంటివి ఇష్టం ఉండదు అంటూ పూజా హెగ్డే తెలిపింది.

# లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్



లవ్లీ సినిమాతో 2012లో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి. మొదటి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో వెంటనే అడ్డా సినిమాలో నటించే అవకాశం దక్కింది. అయితే అడ్డా సినిమా ఫ్లాప్ కావడంతో తెలుగులో ఈ అమ్మడికి ఆఫర్లు తగ్గాయి. ఆ సమయంలోనే కన్నడంలో చంద్రలేఖ అనే సినిమాతో ఎంట్రీ ఇవ్వడం ద్వారా లక్ కలిసి వచ్చింది. తెలుగులో పెద్దగా ఆఫర్లు రాని సమయంలో కన్నడంలో ఈ అమ్మడు బిజీ అయింది. దశాబ్ద కాలం పాటు కన్నడ సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి అక్కడ ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. కేవలం కన్నడ సినిమాల్లోనే కాకుండా అప్పుడప్పుడు ఇతర భాషల్లో కూడా సినిమా ఆఫర్లు రావడం తో అన్ని చోట్ల ఈమె కనిపిస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 15 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ బిజీగానే ఉంది. తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. లవ్లీ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు ఈ లవ్లీ బ్యూటీ ఇప్పటికీ బిజీగా ఉండటానికి కారణం ఆమె అందం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె సినిమా ఇండస్ట్రీకి అడుగు పెట్టి చాలా కాలం అయింది, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆమె అందం పెరుగుతూ వస్తుంది కానీ తగ్గడం లేదు అనేది చాలా మంది చేసే కామెంట్. అందుకే ఆమె ఇండస్ట్రీలో బిజీ బిజీగా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి నటన ప్రతిభ, అందుకు తగ్గట్టుగా నాజూకు అయిన ఫిజిక్ కావడంతో శాన్వి ఇప్పటికీ సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాల ప్రమోషన్ కోసం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతూ ఉంటుంది. అదే సమయంలో తన రెగ్యులర్ డే టు డే లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సైతం శాన్వి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం జరుగుతుంది. ాశ్రీంశీ =ఝుఽ - సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే.. శాన్వి ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు వైరల్ తాజాగా శాన్వి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే ఈ అమ్మడి అందం ముందు అంతా ఆహా అనాల్సిందే. అలాంటిది ఇలా క్లీ వేజ్ షో చేస్తూ మిర్రర్ ముందు నిల్చుని ఫోజులు ఇస్తే ఇంకా ఏమైనా ఉందా అన్నట్టు ఈ ఫోటోలకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మిర్రర్ సెల్ఫీలో శాన్వి మరింత అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. శాన్వి ఇన్‌స్టాగ్రామ్‌లో గతంలో పోస్ట్ చేసిన అందాల ఆరబోత ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు ఇంకాస్త అందంగా ఉన్నాయి అనిపిస్తోంది అంటూ ఆమె ఫాలోవర్స్‌తో పాటు పలువురు నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఇంత అందంగా ఉన్న శాన్వికి తెలుగులో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కక పోవడం విచిత్రంగా ఉంది అంటూ కొందరు తెలుగు ప్రేక్షకులు, తెలుగు నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్ చేస్తూ చర్చించుకుంటున్నారు. బ్లాక్ బస్టర్ హిట్..మెగాస్టార్ ఎమోషనల్ పోస్ట్! కన్నడ మూవీ త్రిశూలంతో.. ఈమధ్య కాలంలో కేవలం కన్నడంలోనే కాకుండా మరాఠీ, మలయాళ సినిమాల్లోనూ నటిస్తోంది. సినిమాలతో పాటు సమాంతరంగా ఈమె వెబ్ సిరీస్‌లు చేస్తే బాగుంటుంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వయసు పెరిగిన కొద్ది మరింత అందంగా కనిపిస్తున్న ఈ అమ్మడిని చూస్తే ముందు ముందు అయినా టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుని, తెలుగు సినిమాలతో బిజీ అవుతుందా అని కొందరు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి శాన్వి త్రిశూలం అనే కన్నడ సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా కాకుండా మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అతి త్వరలోనే ఆ సినిమాలకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు ఒక తెలుగు సినిమా కోసం కూడా ఈమె వద్ద చర్చలు జ రిగాయని తెలుస్తోంది. అయితే ఆ సినిమా కన్ఫర్మ్ అవుతుందా లేదా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుంది.

# పేరెంట్స్, భర్త.. రేణు దేశాయ్ ఎమోషనల్ పోస్ట్

సీనియర్ నటి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ సోషల్ వర్కర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒత్తిడిని అధిగమించేందుకు సామాజిక సేవను తన జీవితంలో భాగంగా మార్చుకున్నారు. ఓ ఎన్జీవో స్థాపించి మూగజీవాల సంరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. వివిధ సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉంటారు.ఎక్కడైనా జంతువులు ఇబ్బందుల్లో ఉన్నాయంటే, వెంటనే స్పంంచి సహాయం అంంచేందుకు ప్రయత్నిస్తుంటారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడులు, వాటి నియంత్రణ, నిర్మూలన అంశం తీవ్ర చర్చకు దారి తీయగా.. ఆ వ్యవహారం ఏకంగా సుప్రీంకోర్టు వరకు చేరిం. వీధి కుక్కల నియంత్రణపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించిం. ఈ నేపథ్యంలో రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన పోస్టులు పెద్ద చర్చనీయాంశంగా మారాయి.సాధారణంగా కూల్ గా, నవ్వుతూ మాట్లాడే రేణు ఈసారి మాత్రం తీవ్ర ఆవేశంతో స్పంంచారు. వీధి కుక్కలను చంపడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో, కొందరు నెటిజన్లు ఆమెను తీవ్రంగా విమర్శించారు. దీనిపై స్పందిస్తూ రేణు దేశాయ్ తాజాగా భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం అ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాశీలో గంగా నదిలో బోటింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన రేణు, తన మనోవేదనను ఆ పోస్టులో వెల్లడించారు."నన్ను కాపాడటానికి అమ్మానాన్న, అన్నయ్య, భర్త ఎవరూ లేరు. తాజా అంశంలో నా తప్పు లేకున్నా కొంతమంది నన్ను విమర్శిస్తున్నారు. మీరు చేసే వ్యాఖ్యలపై తిరిగి స్పంంచను. నేను నమ్మే భగవంతుడు దగ్గర మాత్రమే నా బాధను చెబుతాను. ఆయన నా ప్రార్థన వింటాడన్న నమ్మకం నాకు ఉం. నేను తరచూ కాశీకి ఎందుకు వెళ్తానో మీకు అర్థమై ఉంటుంది" అని ఆమె రాసుకొచ్చారు.అంతేకాదు, వీధి కుక్కల విషయంలో తన పోరాటం కొనసాగుతుందన్న విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. "నేనెప్పుడూ నా వ్యక్తిగత హక్కుల కోసం పోరాడలేదు. కానీ వీధి కుక్కల విషయంలో పోరాటం ఆపను. కొన్ని కుక్కలు చేసిన తప్పు వల్ల వందల సంఖ్యలో వాటిని చంపాలనే నిర్ణయం సరైనది కాదు. ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకునే వరకూ పోరాడుతూనే ఉంటాను" అని రేణు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఆమె ప్రెస్ మీట్ అనంతరం రాజకీయ పార్టీలో చేరనున్నారన్న వార్తలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అయితే ఆ ప్రచారాన్ని రేణు ఖండించారు. తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని, ఇది పూర్తిగా మూగజీవాల సంరక్షణ కోసం చేస్తున్న పోరాటమేనని స్పష్టతనిచ్చారు. సామాజిక సేవే తన లక్ష్యమని, ఎన్ని విమర్శలు వచ్చినా జంతువుల కోసం పోరాటం కొనసాగిస్తానని రేణు దేశాయ్ మరోసారి తేల్చిచెప్పారు.




printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 , vijethateluguaily@gmail.com